విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు
సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న
మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్
మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా
విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల
సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా
విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136

RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 | సంచిక : 199 | బుధవారం, ఫిబ్రవరి 19, 2025 | ఎడిటర్:వేణుగోపాల్‌రెడ్డి | పేజీలు : 8 | వెల: రూ.2

సైబర్ భద్రతలో సూపర్: సీఎం రేవంత్

తెలంగాణ దేశంలోనే నంబర్ వన్‌గా ఉంది

షీల్డ్-2025 సైబర్ సెక్యూరిటీ సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి

సైబర్ నేరాల దర్యాప్తులో ఆదర్శంగా ఉన్నాం

హైదరాబాద్: సైబర్ భద్రతలో తెలంగాణ దేశంలోనే నంబర్ వన్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. సైబర్ నేరాల దర్యాప్తులోనూ దేశానికే ఆదర్శంగా ఉన్నామని చెప్పారు. ఈ తరహా నేరాలను నియంత్రించడంలో జాతీయ స్థాయిలో తెలంగాణ ముందు వరుసలో ఉందంటూ కేంద్ర ప్రభుత్వం కితాబిచ్చిందని గుర్తు చేశారు. సైబర్ నేరాలు ఆకాశమే హద్దుగా కొత్త రూపాలు సంతరించుకుంటున్నాయుని, వీటిని అరికట్టేందుకు ఒక రాష్ట్రం చేసే ప్రయత్నాలు ఫలితాలును ఇవ్వవని, రాష్ట్రాలన్నీ సమన్వయంతో దేశం ఒక యూనిట్‌గా పనిచేయాల్సిన అవసరం ఉందని అభిఉప్రాయపడ్డారు. ఇందుకు షీల్డ్-2025 వంటి సైబర్ సెక్యూరిటీ సదస్సులు మంచి వేదికలుగా నిలుస్తాయుని అన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (టీజీసీఎస్‌బీ), సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ (ఎస్‌సీఎస్‌సీ) సంయుక్త ఆధ్వర్యంలో హెచ్‌ఐసీసీలో రెండురోజుల పాటు నిర్వహిస్తున్న జాతీయ స్థాయి 'షీల్డ్%-%2025 సైబర్ సెక్యూరిటీ సదస్సు'ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పోలీస్ ఉన్నతాధికారులతో కలిసి సీఎం మంగళవారం ప్రారంభించారు. అలాగే టీజీ సైబర్ సెక్యూరిటీ బ్యూరోకు చెందిన సెక్యూరిటీ ఆపరేషన్స్ సెంటర్ (సీఓసీ), సైబర్ ఫ్యూజన్ సెంటర్ (సీఎఫ్‌సీ), చిన్నారులపై లైంగిక వేధింపుల కేసులను పరిష్కరించే చైల్డ్ ప్రొటెక్షన్ యూనిట్‌లను వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం సదస్సునుద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడారు.

హెల్ప్‌లైన్ నంబర్ 1930 అందరికీ చేరాలి

'సైబర్ నేరగాళ్లు ఇటీవలి కాలంలో దేశవ్యాప్తంగా దాదాపు రూ.22 వేల కోట్లు కాజేసినట్టు అంచనాలు ఉన్నాయి. ప్రజల జీవన స్థితిగతులను, ఆర్థిక వ్యవస్థను దెబ్బతీసే ఇలాంటి ప్రమాదకరమైన పరిణామాలను అరికట్టాల్సిన అవసరం ఉంది. ఫేక్‌న్యూస్, సోషల్ మీడియా ద్వారా తప్పుడు సమాచార వ్యాప్తి కూడా సమాజానికి చేటు చేస్తున్నాయి. సమాజంలో కొంతమంది జరగని నేరాలు జరిగినట్టు, జరగని దాడులు జరిగినట్టు లేదా మరో రూపంలో డీప్ ఫేక్ న్యూస్ వ్యాప్తి చేస్తున్నారు. ఆర్థిక నేరాలతో పాటు ఇలాంటి వాటన్నింటినీ నియంత్రించాల్సిన అవసరం ఉంది. సైబర్ నేరాలను అరికట్టడానికి ఐటీ సంస్థలు, నిపుణులతో కలిసి తెలంగాణ నిబద్ధతతో పనిచేస్తోంది. ఇందులో భాగంగా సైబర్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 నిర్విరామంగా 24 గంటలూ పనిచేస్తోంది. ఈ విషయాన్ని అందరికీ చేరవేయాలి..' అని ముఖ్యమంత్రి

(మిగతా 2వ పేజీలో)

ఏపీకి గ్రోత్ ఇంజన్‌గా ఆక్వా పరిశ్రమ

టెక్నాలజీ వాడితే అద్భుత ఫలితాలు

నూతన పద్ధతులతో 30% వృద్ధి సాధ్యం

ఏఐతో రొయ్యల వ్యాధులు విశ్లేషించవచ్చు

ప్రకృతి సేద్యంతో ప్రపంచవ్యాప్త డిమాండ్

ఆక్వా రంగానికి ప్రభుత్వ ప్రాధాన్యం

నిబంధనల ప్రకారమే సాగు చేపట్టాలి

'ఆక్వా టెక్ 2.0' సదస్సులో సీఎం

అమరావతి, ఫిబ్రవరి 18 : రాష్ట్ర ఆర్థిక పరిపుష్టికి ఆక్వా రంగం గ్రోత్ ఇంజన్‌గా నిలుస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. టెక్నాలజీని వాడితే ఆక్వా రంగంలో మరిన్ని అద్భుత ఫలితాలు సాధించవచ్చన్నారు. ఖర్చులు తగ్గించేందుకు, నాణ్యత పెంచేందుకు కృత్రిమ మేధ (ఏఐ)ను ఆక్వా రంగంలోనూ విరివిగా వాడాలన్నారు. రొయ్యలకు ఏ జబ్బులు వచ్చే అవకాశం ఉందో ఏఐతో ముందే విశ్లేషించి తెలుసుకోవచ్చని, సరైన మందులతో ముందుగానే చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. సాంకేతికను జోడించి, నూతన పద్ధతులు అవలంబిస్తే.. ఆక్వా రంగంలో 30% వృద్ధి రేటు సుసాధ్యం చేయవచ్చని చెప్పారు. విజయవాడలోని

(మిగతా 2వ పేజీలో)

ఐదేళ్లలో వాణిజ్యం రెట్టింపు

అదే లక్ష్యంతో ముందుకెళ్దాం

ద్వైపాక్షిక చర్చల్లో భారత్, ఖతార్ సంయుక్త నిర్ణయం

ప్రధాని మోదీతో భేటీ అయిన ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్

న్యూఢిల్లీ: వచ్చే ఐదేళ్లలో ఇరు దేశాల మధ్య వాణిజ్యాన్ని రెట్టింపు స్థాయికి పెంచుకోవాలని భారత్, ఖతార్ నిర్దేశించుకున్నాయి. ప్రస్తుతం 14 బిలియన్ డాలర్లుగా ఉన్న వాణిజ్యాన్ని 28 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి. ఈ మేరకు ద్వైపాక్షిక చర్చల్లో పలు ఒప్పందాలు చేసుకున్నాయి. ఇరు దేశాల మధ్య సంబంధాన్ని 'వ్యూహాత్మక భాగస్వామ్యం' స్థాయికి పెంచుకోవాలని నిర్ణయించుకున్నాయి. ఈ మేరకు భారత ప్రధాని మోదీ, ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమాద్ అల్-థానీ మధ్య మంగళవారం ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో ద్వైపాక్షిక చర్చలు జరిగాయి.

ఐదు ఒడంబడికలపై సంతకాలు

ఆర్థిక భాగస్వామ్యం, సహకారం, యువజన వ్యవహారాలు, క్రీడలు, పురాతన వస్తువుల నిర్వహణ తదితర అంశాల్లో ఐదు ఒడంబడికలపై ఇరు దేశాధినేతలు సంతకాలు చేశారు. ఇరు దేశాల మధ్య ద్వంద్వ పన్నుల విధానం నివారణ ఒప్పందం పొడిగింపుపైనా సంతకాలు జరిగాయి. " ఖతార్‌తో ద్వైపాక్షిక బంధాన్ని వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి పెంచాం. వాణిజ్యం, ఇంధన భద్రత, పెట్టుబడులు, సాంకేతికత, ఇరు దేశస్తుల మధ్య సత్సంబంధాలు తదితర అంశాల్లో పరస్పర భాగస్వామ్య ధోరణిని ఇక మీదటా కొనసాగిస్తాం" అని ఇరు దేశాల

(మిగతా 2వ పేజీలో)

తప్పుడు కేసు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్ట్ చేశారు: వైసీపీ అధినేత జగన్

కక్ష సాధింపు చర్యకు అద్దం పట్టేలా వంశీ అరెస్టన్న జగన్

గన్నవరం టీడీపీ ఆఫీసుపై దాడి వ్యవహారంపై సత్యవర్ధన్ ఫిర్యాదు

వంశీ తప్పులేదని న్యాయమూర్తి ముందు సత్యవర్ధన్ వాంగ్మూలం ఇచ్చాడన్న జగన్

వైసీపీ నేత, గన్నవరం మాజీ ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై కూటమి ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతోందని ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆరోపించారు. తప్పుడు కేసులు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్టు చేశారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. నేడు విజయవాడ సబ్ జైల్లో వల్లభనేని వంశీతో ములాఖత్ అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. వంశీని అరెస్టు చేసిన తీరు రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలకు నిదర్శనమని చెప్పారు. నాడు గన్నవరంలోని టీడీపీ కార్యాలయంపై దాడి జరగగా... అందులో కంప్యూటర్ ఆపరేటర్ గా పనిచేస్తున్న సత్యవర్ధన్ పోలీసులకు ఫిర్యాదు చేశారని జగన్ గుర్తుచేశారు. అదే సత్యవర్ధన్ న్యాయమూర్తి వద్ద వాంగ్మూలం ఇస్తూ.. వంశీ ఎలాంటి తప్పు చేయలేదని చెప్పారన్నారు. అయినప్పటికీ వంశీపై ప్రభుత్వం తప్పుడు కేసు పెట్టిందని ఆరోపించారు. టీడీపీ నేత పట్టాభితో నాటి గన్నవరం ఎమ్మెల్యే వంశీని అత్యంత దారుణంగా తిట్టించారని జగన్ ఆరోపించారు. అసభ్య పదజాలంతో తిడుతూ పట్టాభి రెచ్చగొట్టారని చెప్పారు. గన్నవరం వెళ్లి సవాళ్లు విసిరారని గుర్తుచేశారు. ఈ క్రమంలో టీడీపీ, వైసీపీ వర్గాల మధ్య ఘర్షణ జరిగిందని, టీడీపీ ఆఫీసుపై దాడికి కారణం పట్టాభి రెచ్చగొట్టడమేనని వివరించారు. పోలీసులు లాఠీచార్జి చేసి అందరినీ చెదరగొట్టారని వివరించారు. ఆ సమయంలో

(మిగతా 2వ పేజీలో)

ఫ్యూచర్, ఫోర్త్ సిటీల పేరుతో డ్రామాలు..: కేటీఆర్

రేవంత్‌రెడ్డికి రియల్ ఎస్టేట్ తప్ప స్టేట్ గురించి పట్టింపు లేదు

ఆమనగల్లు రైతుదీక్ష సభలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

రేవంత్ కుటుంబ సభ్యులు ఇటీవల వెయ్యి ఎకరాలు నొక్కేశారు

భూముల రేట్లు పెంచేందుకు అత్తగారి ఊరుకు పెద్ద రోడ్డు వేస్తున్నాడు

నిజాయితీగల మోసగాడు.. అన్నివర్గాల ప్రజలను మోసం చేశాడు

ఆమనగల్లు: ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి రాజకీయ డ్రామా ఆడుతున్నారని, ఆయనకు రియల్ ఎస్టేట్ గురించి తప్ప స్టేట్ గురించి పట్టింపు లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు ధ్వజమెత్తారు. 'వెల్దండలో సీఎం రేవంత్‌రెడ్డికి 500 ఎకరాల భూమి ఉంది. ఆయన కుటుంబ సభ్యులు ఇటీవల వెయ్యి ఎకరాలు నొక్కేశారు. మాడ్గుల ప్రాంతంలో భూముల రేట్లు పెంచేందుకు అత్తగారి ఊరుకు పెద్ద రోడ్డు వేస్తున్నాడు..' అని ఆరోపించారు. రేవంత్‌రెడ్డి సీఎం అయిన తర్వాత 35 సార్లు ఢిల్లీ వెళ్లివచ్చాడని, కనీసం 35 పైసలు కూడా తేలేదని విమర్శించారు. కల్వకుర్తి నుంచి కొడంగల్‌కు వలస వెళ్లిన రేవంత్‌రెడ్డి అక్కడా, ఇక్కడా చేసిందేమీలేదని అన్నారు. అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిన రేవంత్‌రెడ్డి పతనం కల్వకుర్తి నుంచే ప్రారంభం కావాలని

(మిగతా 2వ పేజీలో)

ఫ్యూచర్, ఫోర్త్ సిటీల పేరుతో డ్రామాలు: కేటీఆర్

పిలుపునిచ్చారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో మంగళవారం నిర్వహించిన రైతు నిరసన దీక్షకు కేటీఆర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు.

రేపు పుస్తెల తాళ్లు ఎత్తుకెళతారు..

'కొడంగల్‌లో ఏ ఒక్క రైతుకూ రుణమాఫీ కాలేదు. మహిళలకు రూ.2,500 పెన్షన్ ఇవ్వలేదు. కళ్యాణలక్ష్మి, తులం బంగారం పత్తాలేదు. ఎన్నికల ముందు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారు. కేసీఆర్ పాలనలో ఇతర రాష్ట్రాల నుంచి కార్మికులు ఇక్కడికి వలస వస్తే.. ప్రస్తుతం ఇక్కడి నుంచి వలస పోవాల్సి వస్తోంది. కాంగ్రెస్ పాలనలో మొన్న రైతుల ఇంటి తలుపులు ఎత్తుకెళ్లారు. నిన్న మోటార్లు, స్టార్టర్లు తీసుకెళ్లారు. రేపు మహిళల మెడలో నుంచి పుస్తెల తాళ్లు ఎత్తుకెళ్తారు. కేసీఆర్ పాలనలో రైతులను కడుపులో పెట్టుకుని చూసుకున్నారు. 70 లక్షల మంది రైతులకు రైతుబంధు కింద 12 సీజన్లలో రూ.73 వేల కోట్లు అందాయి. కానీ రేవంత్‌రెడ్డి 420 రోజుల పాలనలో 430 మంది రైతులు, 56 మంది గురుకుల పాఠశాలల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారు. నాగర్‌కర్నూల్‌లో చందు అనే రైతు బ్యాంకు ఎదుట బైక్‌ను కాల్చి నిరసన వ్యక్తం చేశారు. ఆదిలాబాద్‌లో రైతు జాదవరావ్, మేడ్చల్‌లో సురేందర్‌రెడ్డి ఆత్మహత్యలు చేసుకోగా ఇటీవల రియల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్‌రెడ్డి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

రాష్ట్రంలో ఏ వర్గం సంతోషంగా లేదు..

42 శాతం రిజర్వేషన్ల పేరుతో బీసీలను, రూ.15 వేలు రైతు భరోసా ఇస్తానని రైతులను, రూ.12 వేలు ఇస్తానని రైతు కూలీలను, నెలకు రూ.2,500 ఇస్తానని ఆడబిడ్డలను, స్కూటీలు ఇస్తానని యువతులను, లగ్గం చేసుకుంటే తులం బంగారం ఇస్తానని ఆడబిడ్డలను ఇలా రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను రేవంత్‌రెడ్డి మోసం చేశారు. రాష్ట్ర ప్రజలు రేవంత్‌రెడ్డిని తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారు. ఇంకెవరైనా అయితే ఇప్పటికే పాడుబడిన బావిలో

దూకేవారు. కాంగ్రెస్ పాలనలో ఏ వర్గం సంతోషంగా లేదు. రేవంత్‌రెడ్డి నిజాయితీగల మోసగాడు..' అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం కోసం ఇంటికి వచ్చే కాంగ్రెస్ నాయకుల గల్లాలు పట్టుకుని నిలదీయాలని పిలుపునిచ్చారు. రైతు దీక్షలో మాజీ ఉప ముఖ్యమంత్రి రాజయ్య, మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, లక్ష్మారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్‌రెడ్డి, వాణిదేవి, ఎమ్మెల్యే విజయుడు, మాజీ ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మర్రి జనార్ధన్‌రెడ్డి, అంజయ్య యాదవ్, బాల్క సుమన్, ఆల వెంకటేశ్వర్‌రెడ్డి, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేశ్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్, గోలి శ్రీనివాస్‌రెడ్డి, కార్తీక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణా నీటి వివాదంలో కేంద్రం జోక్యం చేసుకోవాలి

మూసీ పునరుద్ధరణకు రూ.4 వేల కోట్లు ఇవ్వండి

అఖిల భారత నీటిపారుదలశాఖ మంత్రుల సదస్సులో మంత్రి ఉత్తమ్

హైదరాబాద్: కృష్ణా జలాల్లో తెలంగా ణకు జరుగుతున్న అన్యాయాన్ని నివారించడానికి ఈ వివాదంలో కేంద్ర ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకోవాలని రాష్ట్ర నీటి పా రుదల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి డిమాండ్ చేశారు. కేంద్ర జల్‌శక్తి శాఖ ఆధ్వుర్యంలో మంగళవారం రాజస్తాన్‌లోని ఉదుయ్‌పూర్‌లో జరిగిన 2వ అఖిలభారత నీటిపారుదల శాఖ మంత్రుల సమావేశంలో ఆయిన మాట్లాడారు. శ్రీశైలం జలాశయం, నాగార్జునసాగర్ కుడి కాల్వ ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అక్రమంగా నీటిని తరలించటాన్ని ఆపాలని కోరారు. ఏపీ వాడుకుంటుున్న నీటిని కచ్చితంగా లెక్కించడానికి టెలిమెట్రీ కేంద్రాలను ఏర్పాటు చేసి కృష్ణా బోర్డు పర్యవేక్షించాలని విన్నవించారు. కృష్ణా జలా ల్లో తెలంగాణకు హక్కుగా రావాల్సిన నీటి పై కృష్ణా ట్రిబ్యునల్-2 నిర్ణయం వెంటనే వచ్చేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. పాల మూరు-రంగారెడ్డి, సమ్మక్క-సారక్క, సీతా రామ ప్రాజెక్టులకు సత్వరంగా నీటి కేటాయింపులు జరపాలని కోరారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, ఇతర బరాజ్‌ల పునరుద్ధరణకు తీసుకోవా ల్సిన శాశ్వత చర్యలపై నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) ఏర్పాటు చేసిన నిపుణుల కమిటీ సత్వరంగా నివేదిక ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని మంత్రి ఉత్తుమ్ కోరారు. ప్రాజెక్టుల్లో పూడిక తీతకు కేంద్రం నిధులు ఇవ్వాలని కోరారు.

రణ్‌వీర్‌కు సుప్రీం చీవాట్లు

యూట్యూబ్ షోలో అసభ్యకర వ్యాఖ్యలపై మండిపాటు

సమాజానికే అవమానం అంటూ అభ్యంతరం

ప్రస్తుతానికి అతడిని అరెస్ట్ చేయవద్దంటూ ఆదేశం

న్యూఢిల్లీ: యూట్యూబ్‌లో అనుచిత వ్యాఖ్యలు చేసిన ఇన్‌ఫ్లూయెన్సర్ రణ్‌వీర్ అలహాబాదియా అలియాస్ బీర్‌బైసెప్స్‌పై సుప్రీంకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. అతడి వ్యాఖ్యలు వక్రబుద్ధితో కూడినవంటూ మండిపడింది. 'ఇండియాస్ గాట్ లాటెంట్' పేరుతో యూట్యూబ్‌లో కమెడియన్ సమయ్ రైనా నిర్వహించిన షోలో రణ్‌వీర్ చేసిన అసభ్యకర వ్యాఖ్యలపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం కావడం తెలిసిందే. దీనిపై మహారాష్ట్ర, అసోంల్లో కేసులు నమోదయ్యాయి. ఆయన వ్యాఖ్యలను కోర్టు తీవ్రంగా తప్పుబట్టింది. "మీ మనసులో ఉన్న నీచమైన ఆలోచనలను షోలో వెళ్లగక్కారు. మీరు వాడిన పదజాలం కుమార్తెలు, తోబుట్టువులు, తల్లిదండ్రులే గాక మొత్తంగా ఈ సమాజమే అవమానంగా భావించేలా ఉంది. ఇది అశ్లీలత కాకపోతే మరేమిటి? మీపై నమోదైన కేసులను ఎందుకు కొట్టివేయాలి? దేశవ్యాప్తంగా పలుచోట్ల మీపై నమోదవుతున్న ఎఫ్ఐఆర్‌లను ఎందుకు కలపాలి?" అని న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌ల ధర్మాసనం నిలదీసింది. చౌకబారు ప్రచారం కోసం మీరు ఇలాంటివి చేస్తే, ఇలాగే చీప్ పబ్లిసిటీ కావాలనుకునేవారు బెదిరింపులకు పాల్పడతారంటూ ధర్మాసనం తలంటింది. వాక్ స్వాతంత్ర్యం ఉందని సమాజ సహజ విలువలు, సూత్రాలకు విరుద్ధంగా మాట్లాడేందుకు ఎవరికీ లైసెన్సు లేదని స్పష్టం చేసింది. అతడు వాడిన భాషను మీరు సమర్థిస్తున్నారా? అని లాయర్ అభినవ్ చంద్రచూడ్‌ను ప్రశ్నించగా, వ్యక్తిగతంగా తనకూ అసహ్యం కలిగించాయంటూ ఆయన బదులిచ్చారు.

ఆస్ట్రేలియా టీవీ ప్రోగ్రామ్‌లో ఓ నటుడి డైలాగ్‌ను కాపీ కొట్టి అలహాబాదియా ఈ వ్యాఖ్యలు చేసిన విషయం తమకూ తెలుసునని ధర్మాసనం పేర్కొంది. 'ఇలాంటి కార్యక్రమాలను ప్రసారం చేసేటప్పుడు కనీస జాగ్రత్తలు తీసుకుంటారు. పెద్దలకు మాత్రమే అనే హెచ్చరిక కనిపిస్తుంది. ఆస్ట్రేలియా కార్యక్రమాన్ని కాపీ చేసిన 'ఇండియాస్ గాట్ లాటెంట్'నిర్వాహకులు ఈ జాగ్రత్తలేవీ తీసుకోలేదు'అని ధర్మాసనం తెలిపింది.

ఇకపై కేసులొద్దు

అలహాబాదియాకు చంపుతామంటూ బెదిరింపులు వస్తున్నాయని, ఈ ఒక్క అంశంపైనే చాలా చోట్ల కేసులు నమోదయ్యాయంటూ లాయర్ అభినవ్ చంద్రచూడ్ తెలపడంతో అరెస్ట్ నుంచి రక్షణ కల్పిస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది. ఆయనను ప్రస్తుతానికి అరెస్టు చేయరాదంటూ పోలీసులను ఆదేశించింది. అదేవిధంగా, ఇదే అంశంపై ఇకపై కేసులు నమోదు చేయవద్దని స్పష్టం చేసింది. ఇకపై ఆ యూట్యూబ్ షోను ప్రసారం చేయరాదని స్పష్టం చేసింది. కొంతకాలంపాటు ఇతర షోల్లో పాల్గొనవద్దని అలహాబాదియాకు స్పష్టం చేసింది. పాస్‌పోర్ట్‌ను ఠానే పోలీసులకు ఇవ్వాలని, కోర్టు అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదని, మహారాష్ట్ర, అసోం పోలీసులకు విచారణలో సహకరించాలని అతడిని ఆదేశించింది. తనపై నమోదైన పలు ఎఫ్ఐఆర్‌లను కొట్టివేయాలని, వాటన్నిటిపై ఒకే చోట విచారణ జరపాలంటూ అలహాబాదియా వేసిన పిటిషన్‌పై కేంద్రం, మహారాష్ట్ర, అసోం రాష్ట్ర ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. మహారాష్ట్ర సైబర్ పోలీసులు ఐటీ చట్టం కింద కేసు నమోదు చేశారు. వివాదాస్పద కామెడీ షోకు సంబంధించిన మొత్తం 18 ఎపిసోడ్లను తొలగించాలని యూట్యూబ్‌ను కోరారు. ఖర్ పోలీస్ స్టేషన్‌లో విచారణకు హాజరుకావాలంటూ అలహాబాదియాకు ముంబై పోలీసులు సమన్లు ఇచ్చారు. అయితే, అతడు తమతో టచ్‌లో లేడని ముంబై పోలీసులు తెలిపారు. అలహాబాదియాపై ఇండోర్, జైపూర్‌లలోనూ కేసులు నమోదయ్యాయి.

సైబర్ భద్రతలో సూపర్: సీఎం రేవంత్

చెప్పారు. సైబర్ నేరాలకు అడ్డుకట్ట వేసే ప్రయత్నాల్లో భాగంగా జాతీయ స్థాయిలో ఈ సదస్సు ఏర్పాటుకు చొరవ తీసుకున్నందుకు టీజీసీఎస్‌బీ డీజీ శిఖాగోయల్, ఇతర సిబ్బందిని అభినందించారు.

ఆదిలోనే అడ్డుకట్ట వేయాలి: మంత్రి శ్రీధర్‌బాబు

డేటా భద్రతకు సంబంధించి డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం మార్గ దర్శకాలకు అనుగుణంగా త్వరలో తెలంగాణలో కొత్త సెక్యూరిటీ పాలసీని తీసుకు రానున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సైబర్ నేరాలను తగ్గించడం కాకుండా ఆది లోనే అడ్డుకట్ట వేసే వ్యవస్థ రావాలని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సైబర్ నేరగాళ్లు ఏటా 10 ట్రిలియన్ డాలర్ల సొమ్ము కొల్లగొడుతున్నారని చెప్పారు. భారత్‌లో రూ.15 వేల కోట్ల వరకు దోచుకున్నారని తెలిపారు. చాలామంది మోసపోయినా పోలీసులకు ఫిర్యాదు చేయడం లేదన్నారు. ఒక్కసారి డబ్బులు కోల్పోతే రికవరీ కష్టమని, ప్రజలే సైబర్ మోసాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మోడ్రన్ పోలీసి ంగ్‌లో టెక్నాలజీ అత్యంత కీలకమని డీజీపీ జితేందర్ అన్నారు. సైబర్ సెక్యూరిటీ పరి శోధన, విధాన సంస్కరణలు, నైపుణ్యాభివృద్ధిలో భవిష్యత్ సహకారాల కోసం షీల్డ్-2025 విద్యారంగ భాగస్వాములైన ఐఐటీ హైదరాబాద్, నల్సార్, ఐఎస్‌బీలతో ఎంఓ యూలు కుదుర్చుకుంటున్నట్టు టీజీసీఎస్‌బీ డైరెక్టర్ శిఖాగోయల్ తెలిపారు. కార్యక్ర మంలో హోం శాఖ కార్యదర్శి రవిగుప్తా, ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డి, సైబరాబాద్ పోలీస్ కమిషనర్ అవినాష్ మొహంతి, సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ సెక్రెటరీ జనరల్ రమేశ్ భాజా, 14 రాష్ట్రాలకు చెందిన పలువురు సీనియర్ పోలీస్ అధికారులు, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి సైబర్ సెక్యూరిటీ నిపుణులు, ఐటీ, టెలికాం, రక్షణ.. ప్రజా విధాన సంస్థలు, స్టార్టప్‌ల ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సదస్సు బుధవారం కూడా కొనసాగనుంది.

ఏపీకి గ్రోత్ ఇంజన్‌గా ఆక్వా పరిశ్రమ

ఓ హోటల్‌లో గ్లోబల్ ఫోరం ఫర్ సస్టైనబుల్ ట్రాన్స్‌ఫర్మేషన్ (జీఎఫఎసటీ), ఏపీ మత్స్యశాఖ సంయుక్తంగా మూడు రోజుల పాటు నిర్వహించిన 'ఆక్వాకల్చర్ ఇన్నోవేషన్ టెక్-2.0' సదస్సుకు చివరిరోజైన మంగళవారం సీఎం చంద్రబాబు హాజరై ప్రసంగించారు. "రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న 4 లక్షల ఎకరాల ఆక్వా సాగు 2029-30 నాటికి 10 లక్షల ఎకరాలకు పెరగాలి. అయితే కాలుష్య రహితంగా ఆక్వా సాగవ్వాలి. ప్రకృతి సేద్యం ద్వారా ఏపీ ఆక్వా ఉత్పత్తులకు ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఏర్పడుతుంది. ఈ విధానాన్ని అమలు చేయాలి. ఆక్వా దాణా విషయంలో తగు మార్పులు చేయాలి. ప్రతి ఆక్వా రైతూ సాగు వివరాలు రిజస్టర్ చేయించుకోవాలి. ఇష్టానుసారం చేస్తానంటే మాత్రం ప్రభుత్వం నిబంధనల ప్రకారం వ్యవహరిస్తుంది. ఆక్వాకు ప్రాధాన్యమే మా ప్రభుత్వ అభిమతం. నిబంధనల అమలుకు కూడా అంతే ప్రాధాన్యత ఇస్తాం. కాలుష్య నియంత్రణ విషయంలో కఠినంగా ఉంటాం. రాష్ట్ర స్థూల విలువ జోడింపు(జీవీఏ)లో 8.8శ్ని ఆక్వా వాటాగా ఉంది. ఉత్పత్తి తక్కువున్నా వియత్నాం వాళ్లు విలువ జోడింపులో ముందున్నారు. వియత్నాం 3.9 మిలియన్ టన్నులు ఎగుమతులతో 13 బిలియన్ డాలర్లు ఆర్జిస్తుండగా, మనం 5 మిలియన్ టన్నుల ఎగుమతి చేస్తూ 3 మిలియన్ డాలర్లు మాత్రమే ఆర్జిస్తున్నాం. మనం కూడా ఆ దిశగా ప్రయాణం చేయడానికి ఈ సదస్సులు ఉపయోగపడతాయి. పంటల ఉత్పత్తితో పాటు ప్రాసెసింగ్ ఉంటేనే వ్యవసాయ ఆధార పరిశ్రమకు భవిష్యత్ ఉంటుంది. ఈ ప్రయత్నాలకు ప్రభుత్వం అన్ని రకాలా ప్రోత్సాహం అందిస్తుంది. మన ఉత్పత్తులను ప్రాసెస్ చేయడం ద్వారా మంచి ధరలు పొందవచ్చు. ప్రపంచ ఆహార అలవాట్లు మారుతున్నాయి. దానికి అనుగుణంగా రైతులు కూడా సాగులో మార్పులు చేయాలి. ఆహార పదార్థాల సర్టిఫికేషన్, ట్రేసబులిటీ అనేది రానున్న రోజుల్లో ప్రాధాన్య అంశంగా మారిపోతుంది. రానున్న రోజుల్లో దక్కే అవకాశాలను గుర్తించి, అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయి" సీఎం చెప్పారు.

ఐదేళ్లలో వాణిజ్యం రెట్టింపు

మధ్య చర్చల వివరాలను భారత విదేశాంగ శాఖ కార్యదర్శి అరుణ్‌కుమార్ ఛటర్జీ తర్వాత మీడియాకు చెప్పారు. వ్యూహాత్మక భాగస్వామ్యం అంటే అన్ని అంశాలు ఇమిడి ఉంటాయి. ముఖ్యంగా భద్రత సంబంధ అంశం తలెత్తినప్పుడు ప్రత్యేకంగా దీనిపై రెండు దేశాలు ఉమ్మడి ఎజెండా రూపొందిస్తాయి" అని ఛటర్జీ చెప్పారు. విస్తృత స్థాయి ద్వైపాక్షిక చర్చల తర్వాత మోదీ, అమీర్ తమీమ్‌లు సంయుక్త ప్రకటన విడుదలచేశారు. " సీమాంతర ఉగ్రవాదం సహా అంతర్జాతీయంగా అన్ని రూపాల్లో ఉన్న ఉగ్రవాదాన్ని తుదముట్టిద్దాం. విభేదాలను ద్వైపాక్షిక చర్చలు, బహుముఖ మార్గాల ద్వారా సామరస్యంతో రూపుమాపుదాం" అని ఆ ప్రకటనలో భారత్, ఖతార్ పేర్కొన్నాయి.

పెరగనున్న పెట్టుబడులు

ఒప్పందంలో భాగంగా భారత్‌లో మౌలిక వసతులు, నౌకాశ్ర యాలు, నౌకల నిర్మాణం, ఇంధనం, పునరు త్పాదక ఇంధన రంగం, స్మార్ట్ సిటీ లు, ఫుడ్ పార్క్‌లు, అంకుర సంస్థలతోపాటు కృత్రిమ మేధ, రోబోటిక్స్, మెషీన్ లెర్నింగ్ వంటి నూతన సాంకేతికత రంగాల్లో ఖతార్ పెట్టుబడుల ప్రాధికార సంస్థ పెట్టుబడులను మరింత పెంచుతుంది. అంతర్జాతీయ వివాదా లకు శాంతియుత పరిష్కారాలను చర్చలు, దౌత్యం ద్వారా మాత్రమే సాధించగలమని ఇరు దేశాలు వ్యాఖ్యానించాయి. గత ఏడాది మోదీ ఖతార్‌లో పర్యటించినప్పుడు ఏకంగా 78 బిలియన్ డాలర్ల ద్రవరూప సహజ వాయువు దిగుమతిపై ఒప్పందం కుదుర్చుకున్నారు. 2048 ఏడాదిదాకా మార్కెట్ ధరల కంటే తక్కువకే భారత్‌కు ఖతార్ నుంచి ఏటా 75 లక్షల మెట్రిక్ టన్నుల ఎల్ఎన్‌జీ దిగుమతి అయ్యేలా ఒప్పందం కుదుర్చు కున్నారు. ఫిబ్రవరి 17 నుంచి రెండ్రోజుల పర్యటన కోసం ఖతార్ అమీర్ షేక్ తమీమ్ భారత్‌కు విచ్చేసిన విషయం తెల్సిందే. తమీమ్ భార త్‌లో పర్యటించడం ఇది రెండోసారి. గతంలో 2015లో ఆయన భారత్‌కు వచ్చారు.

తప్పుడు కేసు పెట్టి వంశీని అన్యాయంగా అరెస్ట్ చేశారు: వైసీపీ అధినేత జగన్

వైసీపీ ప్రభుత్వం ఉన్నప్పటికీ పోలీసులు పక్షపాతం చూపించలేదని, రెండు వర్గాలపై కేసులు నమోదు చేశారని జగన్ తెలిపారు. అప్పట్లో చేసిన ఫిర్యాదులో వల్లభనేని వంశీ పేరులేదని గుర్తుచేశారు. ఎందుకంటే దాడి జరిగిన సమయంలో వంశీ అక్కడలేరని వివరించారు. కానీ కూటమి ప్రభుత్వం వచ్చాక వల్లభనేని వంశీని టార్గెట్ చేశారని జగన్ ఆరోపించారు. ఎలాగైనా వంశీని ఇరికించాలనే కుట్రతో టీడీపీ ఆఫీసుపై దాడి కేసును రీఓపెన్ చేసి, వంశీని 71వ నిందితుడిగా చేర్చారని తెలిపారు. వంశీ ఎట్టిపరిస్థితిలోనూ బెయిల్ పై బయటకు రాకుండా చూడాలనే ఉద్దేశంతోనే... గన్నవరం ఆఫీసును తగలబెట్టే ప్రయత్నం చేశారని వంశీపై కేసు పెట్టారని జగన్ విమర్శించారు. నాన్ బెయిలబుల్ కేసు నమోదు చేయాలనే ఉద్దేశంతో తప్పుడు కేసు పెట్టారని జగన్ మండిపడ్డారు.

సిపిఎం జిల్లా స్థాయి క్యాడర్ క్లాసులను జయప్రదం చేయండి

-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి. 18)

జనసముద్రం న్యూస్ భూదాన్ పోచంపల్లి మండలం పిల్లాయిపల్లి గ్రామంలో మార్చి 1,2 తేదీలలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.స్థానిక సిపిఎం కార్యాలయంలో పిల్లాయిపల్లి గ్రామ శాఖ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు ఇచ్చి అమలు మాత్రం చేయడం లేదని అన్నారు.ప్రధానంగా రైతాంగానికి రుణమాఫీ ప్రకటించి ఎనిమిది నెలలు గడుస్తున్నా ఇంకా 40 శాతం మంది రైతాంగానికి రుణమాఫీ కాలేదని అన్నారు.రైతు భరోసా కూడా నేటికి అందరికీ అందలేదని రైతు భరోసా విషయంలో ఇంకా ఒక స్పష్టమైన వైఖరి కూడా ప్రభుత్వం దగ్గర లేదని అన్నారు.మరోపక్క గౌరెల్లి నుండి భద్రాచలం వరకు నిర్మాణం చేస్తున్న రోడ్డులో భూములు కోల్పోతున్న రైతులకు మార్కెట్ రేటు ఇచ్చే విషయంలో ప్రభుత్వం తమ అభిప్రాయం తెలియజేయాలని అన్నారు.మార్చి ఒకటి,రెండు తేదీలలో పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం జిల్లాస్థాయి క్యాడర్ క్లాసులను సిపిఎం ఆల్ ఇండియా కమిటీ సభ్యులు బి.వెంకట్,రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎస్.వీరయ్య గారలు బోధిస్తారని ఈ క్లాసులో సందర్భంగా మార్చి ఒకటో తేదీన సాయంత్రం పిల్లాయిపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న బహిరంగ సభకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ పాల్గొంటున్నారని ఈ

కార్యక్రమాన్ని ప్రజలందరూ పాల్గొని జయప్రదం చేయాలని,క్లాసులకు తగిన సహకారం అందించాలని నర్సింహ కోరారు.ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి,సిపిఎం సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి,శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి,మండల కార్యదర్శివర్గ సభ్యురాలు అందెల జ్యోతి,గ్రామ సభ్యులు పగిళ్ల లావణ్య,పగిళ్ల గంగారెడ్డి,పగిళ్ల మల్లారెడ్డి,అశోక్, బాతుక బిక్షపతి,కాగు నర్సింహ,కంజర్ల అశోక్ పాల్గొన్నారు.

రాచకొండ పోలీసుల వేగవంతమైన,నిష్పాక్షిక విచారణతో నేరస్తులకు కఠిన శిక్షలు

అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో పాత కక్షలతో ఒక వ్యక్తిని చంపిన కేసులో 17 మంది నిందితులకు జీవితఖైదు శిక్ష

ఎస్సీ,ఎస్టీల మీద నేరాలకు పాల్పడే వారి మీద కఠిన చర్యలు:సీపీ సుధీర్ బాబు ఐపీఎస్

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి. 18) జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అజీంపేట గ్రామంలో పాత కక్షలతో ఒక వ్యక్తిని చంపిన సంఘటన సిఆర్.నెం 76/2017 కేసులో 17 మంది నిందితులకు నల్గొండలోని ఎస్సీ,ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు ఈ రోజు జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది.కొందరు ఆవేశపరుల కుల అహంకారం,పాత కక్షలు,తాత్కాలిక ఉద్రేకం అన్నీ కలిసి ఒక వ్యక్తి మరణానికి కారణమైన సంఘటన అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని అజీంపేట గ్రామంలో 2017 సంవత్సరంలో జరిగింది.ఈ కేసులో వివరాలను పరిశీలిస్తే ఈ సంఘటనలో మృతుడు బట్ట లింగయ్య గతంలో అదే గ్రామానికి చెందిన యాదవ సామాజిక వర్గానికి చెందిన ఒక వ్యక్తి మరణానికి కారణమయ్యి బెయిలు మీద బయటకు రావడం జరిగింది.ఆ పగను మనసులో ఉంచుకున్న అతని కుటుంబ సభ్యులు మరియు తోటి కులస్తులు దసరా పండుగ సందర్భంగా జరిగే ఉత్సవాల్లో మృతుడు బట్ట లింగయ్య కుటుంబంతో సహా పాల్గొనడానికి వెళ్తున్న క్రమంలో గతంలో తన వల్ల చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులకు ఎదురుకాగా వారు క్షణికావేశంతో ఉద్రేకానికి లోనై,దుర్భాషలాడుతూ విచక్షణ రహితంగా,సామూహికంగా భౌతిక దాడికి పాల్పడడం మూలంగా తీవ్ర గాయాల పాలై మృతి చెందడం జరిగింది.ఈ ఉద్రిక్త ఘటన గురించిన సమాచారం అందిన తక్షణమే రంగంలోకి దిగిన అడ్డగూడూరు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు.కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు యు/ఎస్,147, 302, 323 504 ఆర్/డబ్ల్యూ 149 %ఉ%109 ఐపిసి %ఉ% సెక్షన్ 3(1)(ఆర్)(ఎస్),3(2)(విఏ) ఎస్సీ,ఎస్టీ చట్టం,మరియు అడ్డగూడూరు స్టేషన్ ఎస్సీ నెం 45/2018 ప్రకారం కేసు నమోదు చేసిన అనంతరం ఉన్నతాధికారుల పర్యవేక్షణలో కేసు విచారణ ప్రారంభం అయింది.ప్రస్తుతం ఖమ్మం జిల్లా ఇంటెలిజెన్స్ అదనపు ఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఎస్.రమేష్ అప్పుడు ఎసిపి హోదాలో ఈ కేసు విచారణను నిష్పక్షపాతంగా వేగవంతంగా నిర్వర్తించి,పక్కా సాక్ష్యాధారాలను సేకరించి కోర్టు ముందు ఉంచడం జరిగింది.ఈ కేసులో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అఖిల వాదనలు వినిపించారు.సాక్ష్యాదారాల పరిశీలన అనంతరం నల్గొండలోని



ఎస్సీ,ఎస్టీ స్పెషల్ సెషన్స్ కోర్టు ఈ కేసులో 17 మంది నిందితులు ఒక్కొక్కరికి జీవిత ఖైదు శిక్ష మరియు రూ.6000/- జరిమానా విధించింది.తాత్కాలిక ఆవేశాలకు లోనై ఎవరూ చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదు:సీపీ సుధీర్ బాబు ఐపీఎస్ తాత్కాలిక ఆవేశంలో విచక్షణను మరిచి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడేవారు తగిన శిక్షను అనుభవించాల్సి వస్తుందని,తమ చక్కటి భవిష్యత్తును కోల్పోయి జైలు జీవితం గడపాల్సి వస్తుందని కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ పేర్కొన్నారు.ఎటువంటి పరిస్థితుల్లోనూ వ్యక్తులు తాత్కాలిక ఆవేశాలకు లోనుకాకూడదని,కులతత్వాన్ని విడనాడాలని,చట్టాన్ని చేతిలోకి తీసుకోకూడదని సూచించారు.ఎస్సీ,ఎస్టీ చట్టాన్ని పూర్తిస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయడానికి రాచకొండ పోలీసులు అహర్నిశలు కృషి చేస్తున్నారని,నేరస్తులకు చట్ట ప్రకారం శిక్షలు విధించేలా చేస్తున్నామని,బాధితులకు తగిన న్యాయం అందించడానికి నిష్పాక్షిక మరియు వేగవంత విచారణ విధానాలను అనుసరిస్తున్నామని ఈ సందర్భంగా కమిషనర్ తెలిపారు.రాచకొండ పరిధిలో అన్ని రకాల నేరాలు అదుపుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ చట్టం అమలుకు మరియు మహిళల పట్ల జరిగే నేరాల అదుపుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు.ఈ కేసులో శిక్ష విధించబడ్డ నిందితులు: ఏ1)పండుగ రామస్వామి తండ్రి రాజముల్లు వయస్సు, 21,వృత్తి: విద్యార్థి,కులం: యాదవ్,ఏ2)పండుగ సాయిలు తండ్రి రామస్వామి, వయస్సు:40సం, ,కులం:యాదవ్, వృత్తి:వ్యవసాయం, రాములు,5 సం,,పాండుగ రాములు,5 సం,కులం:యాదవ్,ఏ4)పండుగ మల్లేష్ తండ్రి చిన్న రాములు వయస్సు:25 సం,,కులం:యాదవ్ వృత్తి:విద్యార్థి, ఏ5)బండగొర్ల వలరాజు తండ్రి రామచంద్ర,వయస్సు:35 సం,, కులం:యాదవ్,వృత్తి:వ్యవసాయం,ఏ6) పండుగ యాదయ్య తండ్రి వీరమల్లు,వయస్సు:42 సం,,వృత్తి: వ్యవసాయం, కులం:యాదవ్, ఏ7)జక్కుల రమేష్/ఓ బిక్షం,వయస్సు:25 సం,,కులం:యాదవ్,వృత్తి:విద్యార్థి,ఏ9) ఓ విద్యార్థి, ఏ11) పండుగ నర్సాయిష్ తండ్రి రామస్వామి,వయస్సు:50 సం, కులం:యాదవ్, వృత్తి: వ్యవసాయం,ఏ12) పండుగ సత్యనారాయణ తండ్రి పిత్చియా,వయస్సు:30 సం,కులం: యాదవ్ వృత్తి: వ్యవసాయం, ఏ13) బండగొర్ల నాగమ్మ భర్త వల్రాజు,వయస్సు:30 సం,,కులం:యాదవ్ వృత్తి:వ్యవసాయం,ఏ14) పండుగ శ్రీను / ఓపెద్ద పిచ్చయ్య,వయస్సు:30 సం,,కులం:యాదవ్,వృత్తి:వ్యవసాయం,ఏ15) పనగ మల్లయ్య తండ్రి పెద్ద పిచ్చయ్య వయస్సు:40 సం,, కులం:యాదవ్,వృత్తి:వ్యవసాయం,ఏ16) పండుగ లింగయ్య తండ్రి పెద్ద పిచ్చయ్య,వయస్సు:35 సం,,కులం:యాదవ్,వృత్తి:వ్యవసాయం,ఏ17) జక్కుల లచ్చయ్య తండ్రి బక్కయ్య,వయస్సు:38 సం,, కులం:యాదవ్,వృత్తి:వ్యవసాయం ఏ18) పిలబోయిన లింగయ్య తండ్రి ఐలయ్య,వయస్సు:40సం,,కులం:యాదవ్, వృత్తి:సర్పంచ్ ఆర్/ఓ: అజీంపేట(గ్రామం) గ్రామం,అడ్డగూడూరు (ఎం).ఏ8) జక్కుల.బిక్షమయ్య తండ్రి బక్కయ్య,వయస్సు:45 సం,ఈ కేసు విచారణలో ఉండగా మరణించడం జరిగింది.

విశ్వకర్మ వడ్రంగి ఘనంగా సన్మానం

తంగాలపల్లి రవికుమార్ సన్మానించిన విశ్వకర్మ నాయకలు

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –యాదాద్రి భువనగిరి జిల్లా విశ్వకర్మ వడ్రంగి సంఘం భువనగిరి అధ్యక్షులు చెన్నోజు నరేంద్ర చారి అధ్యక్షతన మన విశ్వకర్మ బంధువు ఆత్మీయుడు టిపిసిసి డెలికేట్ ఉమ్మడి నల్గొండ జిల్లా ప్లానింగ్ బోర్డ్ మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడ్డ భువనగిరి విశ్వకర్మ వడ్రంగి సంఘం అధ్యక్షులు చెన్నూరు నరేందర్ చారి మరియు అతని తోటి కమిటీ సంఘ సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు అలాగే విశ్వకర్మజాతికి ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మరియు భువనగిరిలో విశ్వకర్మ ముద్దుబిడ్డ ప్రొఫెసర్ జయశంకర్ సార్ విగ్రహాన్ని ఏర్పాటు చేపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం కమిటి సభ్యులు ఉపాధ్యక్షులు ఉప్పల జ్ఞానేశ్వర్, బాషపల్లి ఆంజనేయులు, ప్రధాన కార్యదర్శి పాములపర్తి లక్ష్మీనారాయణ,

కోశాధికారి రాళ్ల బండి శ్రీధర్ చారి, సహాయ కార్యదర్శులు భాష పల్లి లక్ష్మణాచారి, కాసోజు పాండురంగచారి, మహంకాళి సురేష్ చారి సంఘం గౌరవ సలహా దారులు రాళ్ల బండి బాలచారి, గన్నెముక్కల బిక్షపతి, మీడియా మిత్రులు కూరెళ్ళ మల్లేష్ చారి, వీరవెల్లి రమేష్చారి మరియు సంఘం సభ్యులు చేపర్తి నరసింహ చారి పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రానికి వన్నె తెచ్చిన మహబూబాబాద్ పోలీస్ అంజయ్య

అల్ ఇండియా లో సిల్వర్ మెడల్ పొందిన అంజయ్య ను అభినందించిన

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాద్ కేకన్ ఐపీఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 18మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంరెండు నెలల పాటు ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో ఎస్పీ రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యుటీ వింగ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకుని ఇంటిగ్రేటర్ ఇంటెలిజెన్స్ ట్రైనింగ్ అకాడమీ లో ఎస్పి రామకృష్ణ ఇంటలిజెన్స్ సెక్యుటీ వింగ్ ఆధ్వర్యంలో ట్రైనింగ్ తీసుకుని ఈనెల ఫిబ్రవరి 10నుండి15 తారీఖున ఝార?ండ్ రాష్ట్రం రాంచీ లో జరిగిన 68 వ ఆల్ ఇండియా పోలీస్ డ్యూటీ మీట్ లో ఆంటీ సబటేజ్ చెక్ రూమ్ సర్చ్ విభాగం వివిఐపి విఐపి నివాసం ఉండే రూంను ఎలాంటి హానికర వస్తువులు లేకుండా చుకునే విధానంలో తెలంగాణా తరుపున పాల్గొన్న అంజయ్యకు సిల్వర్ మెడల్ ఝార?ండ్ ఐజి ఎస్.కే సిహ్నా చేస్తులమీదుగా అందుకున్నారు ఇందుకు మహబూబాబాద్ జిల్లా తరుపున జిల్లా సూపర్ఇండెంట్ ఆఫ్ పోలీస్ సుధీర్ రాంనాద్ కేకన్ రిజర్వు డి.ఎస్.పి శ్రీనివాస్ మరియు విజయ్ ప్రతాప్,అడ్మిన్ రిజర్వు ఇన్ స్పెక్టర్ అనిల్ కుమార్ బాంబు స్క్వాడ్ సిబ్బంది ఆంజయ్యకు అభినదలు తెలియజేశారు

అంగన్వాడి స్కూల్,గ్రామా నర్సరీని సందర్శించిన ఎంపీడీఓ,విజయ్ కుమార్, జడ్పీ సీఈవో విద్యాలత,

జనసముద్రం న్యూస్ హన్మకొండ ఫిబ్రవరి18:

ఈరోజు ఎల్కతుర్తి మండలం వీరనారాయణపూర్ గ్రామంలో ఎంపీడీఓ, విజయ్ కుమార్, జడ్పీ సీఈవో విద్యాలత,గ్రామ కార్యదర్శి శ్రీనాథ్, ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ సంపత్ లతో కలిసి అంగన్వాడి స్కూల్ ను సందర్శించి పిల్లలతో కాసేపు మాట్లాడారు, అక్కడ వారికి పౌష్టికాహారం, వంటకాలు ఎలా అందుతున్నయో లేదో వాటిలో నాణ్యత సరిగా ఉందో లేదో తెలుసుకొని వంటకాలను పరిశీలించి అక్కడి సిబ్బందితో మాట్లాడుతూ వంటకాలలో నాణ్యత లోపించకుండా చూడాలన్నారు. ఆ తర్వాత గ్రామ నర్సరీని సందర్శించారు, అక్కడ పెరుగుతున్న మొక్కలను పరిశీలించి ఎండాకాలంలో మొక్కలు ఎండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచనలు ఇచ్చారు.

శ్రీశైల పాదయాత్ర శివస్వాములకు మజ్జిగ పండ్లు పంపిణీ

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి ఽ

గత 40 రోజులుగా శివదీక్ష కొనసాగించిన శివస్వాములు ఇరుముడి కట్టుకుని పాదయాత్ర గా శ్రీశైలం బయలుదేరిన శివ స్వాములకు సనాతన హిందూ దేవాలయాల పరిరక్షణ సమితి అధ్యక్షుడు దేవరకొండ నర్సింహ చారి ఆధ్వర్యంలో మజ్జిగ పండ్లు పంపిణీ చేశారు ఎంతో భక్తి శ్రద్ధలతో శివమాలలు ధరించి నిష్టతో మండల దీక్ష పూర్తి చేసుకొని శ్రీశైలం కు పాదయాత్ర తో వెళ్ళటం చాలా గొప్ప విషయం అని అన్నారు ఇట్టి కార్యక్రమంలో పచ్చలకట్ట సోమేశ్వర ఆలయ చైర్మెన్ కొల్లూరి రాజు ప్రధాన అర్చకులు కప్పగంతుల నాగరాజు శర్మ గంగరాజు సతీష్ ముదిరాజ్ పిలక సంతోష్ కిషోర్ రాళ్లబండి కృష్ణాచారి ధీరవత్ వినోద్ ఎదగని సంతోష్ విజయ్ వర్షిత్ లు పాల్గొన్నారు.

అసంపూర్తి సర్వే కాదు పూర్తి స్థాయి సర్వే నిర్వహించాలి

-రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు బాల లక్ష్మీ

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (ఫిబ్రవరి. 18) జనసముద్రం న్యూస్ పీర్జాదిగూడ: –తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన కుల గణన సర్వేను పూర్తి స్థాయి నిర్వహించి క్షేత్ర స్థాయిలో వివరాలను పొందుపరచాలని రాష్ట్ర బీసీ కమిషన్ సభ్యురాలు బాలలక్ష్మీ అన్నారు.మంగళవారం నాడు మేడ్చల్ నియోజకవర్గం పీర్జాదిగూడ కార్పొరేషన్ కార్యాలయం లో కుల గణన పై నిర్వహించిన సమీక్ష సమావేశంలో మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్యూనరెటర్లు,వార్డ్ అధికారులకు సర్వేకు సంబంధించిన దిశ నిర్దేశం చెయ్యాలని కమిషనర్ త్రిలేశ్వర్ రావు కు సూచించారు.

22.23.24 తేదీలలో బాలకుమరస్వామి జాతర

మహబూబాబాద్ జిల్లా జన సముద్రం న్యూస్ రిపోర్టర్ గంగారం ఫిబ్రవరి 18 గంగారం మండలం మడగూడెం కృష్ణ నగర్ లో జరిగే చుంచ వారి ఇలవేల్పుల జాతర ఫిబ్రవరి 22.23మరియు 24 తేదీలలో నిర్వహిస్తున్నట్లు ఈ రోజు మడగూడెంలో జాతర గోడ ఆహ్వాన పత్రికలను ఆవిష్కరించం జరిగింది.జాతర కార్యక్రమాలు 22 న శనివారం రోజున మ.2 గం.లకు వనం తెచుట మరియు సాయంత్రం 5 గం.లకు పాన్పు తెచ్చుట.23 న ఆదివారం రోజున దేవుని గద్దెల మీద నిలుపుట మొక్కులు చెల్లించుట.మధ్యహ్నం 3గం.లకు గంగా స్నానం కు పోవుట .రాత్రి 2గం.లకు గుడి మెలుగుట .24 సోమవారం రోజు సాయంత్రం దేవత వన ప్రవేశం తే..జా.. న 4 గం.లకు హారానికి పోవుట.కార్యక్రమాలు నిర్వహిస్తారనీ తెలిపారు.సీమ కుమారుడు. చుంచ రాజశేఖర్.పెద్ద వడ్డేలు పెండకట్ల వంశీయులు.పడిగా వడ్డేలు యాప వంశీయులు.తలపతులు.నిగామణులు చుంచ వంశీయులు.ఆర్తి బిడ్డ రావుల వంశీయులు అని అన్నారు.జాతర సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ మరియు అల్లూరి సీతారామరాజు యూత్ ఆధ్యర్యంలో గేమ్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.క్రీడాకారులు 20 వ తేది కంటే ముందే తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు ఈ పత్రిక ఆవిష్కరణ కార్యక్రమంలో చుంచ సారయ్య .సారంగాధర్.శ్రీను రాజేష్ .మద్దెల సమ్మక్క మరియు చుంచ వంశీయులు పాల్గొన్నారు.

బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ కు వినతిపత్రం అందజేత

చట్టసభల్లో బీసీలకు రిజర్వుడు స్థానాలు కేటాయించాలి

లక్షకోట్లతో బీసీ బ్యాంకు ఏర్పాటు చెయ్యాలి,

కేంద్రంలో బీసీ మంత్రిత్వశాఖను ఏర్పాటు చెయ్యాలి.

సానుకూలంగా స్పందించిన ఈటెల రాజేందర్,

ప్రధాని దృష్టికి తీసుకెళ్తానని హామీ

శంతన్ రామరాజు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి.

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 18

మహబూబాబాద్.బీసీలకు చట్టసభల్లో ఎంపీ, ఎమ్మెల్యే రిజర్వుడు స్థానాలు కేటాయించాలని శంతన్ రామరాజు కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారంనాడు మానుకోటను విచ్చేసిన మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసి వినతిపత్రం అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఎంపీ ఈవిషయంపై ప్రధాని దృష్టికి తీసుకుపోతానని హామీ ఇచ్చారు. అనంతరం శంతన్ రామరాజు మాట్లాడుతూ విద్య, వైద్య, ఉపాధి, రాజకీయ, పదోన్నతుల్లో బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతోందని వాపోయారు. జనాభాలో సగానికిపైగా ఉండి ఉత్పత్తిశ్రేణి వర్గాలుగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఆర్థిక వెన్నెముకగా బీసీలు ఉన్నారన్నారు. ప్రతియేటా బీసీలకు బడ్జెట్లో నామమాత్రపు నిధులు కేటాయిస్తూ వాటిని పేపర్ల వరకే పరిమితం చేస్తున్నారని విచారం వ్యక్తంచేశారు. చట్టసభల్లో బీసీలకు రిజర్వుడు స్థానాలతో పాటు లక్షకోట్లతో బీసీ బ్యాంకును ఏర్పాటు చెయ్యాలని డిమాండ్ చేశారు. వందకోట్లున్న బీసీలకు కేంద్రంలో ఒక మంత్రిత్వశాఖ లేకపోవడం సిగ్గుచేటని తక్షణమే ఆలోటును పూరించాలని సూచించారు. బీసీలను ఓటుబ్యాంకుగా చూస్తే సహించే రోజులు కావన్నారు. బీసీ యువత, మేధావులు చైతన్యవంతులై తమకు జరుగుతున్న అన్యాయాన్ని గొంతెత్తి చాటుతున్నారని హర్షం వ్యక్తంచేశారు. బీసీలంతా కలిసి తమ హక్కుల సాధనలో ముందుండాలని పిలుపునిచ్చారు. ఇంకా ఈకార్యక్రమంలో బీసీ నాయకులు కమ్మగాని కృష్ణమూర్తి, కోలా సత్యం, అల్వాల లాలయ్య, వీరమల్ల ప్రేమ్ కుమార్, చుక్కల నరేష్, మల్లం యశ్వంత్, ఎలగలబోయిన శ్రావణ్, తోట సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సంత్ సేవాలాల్ 28వ జయంతి వేడుకలు

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి కెతావత్ చిరంజీవి సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు భువనగిరి శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ జీవిత ఆశయాలను సాధిస్తూ ప్రతి ఒక్కరు ఉన్నత స్థాయికి ఎదగాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళవారం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని రావిభద్ర రెడ్డి గార్డెన్స్ నందు జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సంత్ సేవాలాల్ చిత్రపటానికి జిల్లా కలెక్టర్ , బంజారా ఉత్సవ కమిటీ ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సద్గురు సంతా సేవాలాల్ మహారాజ్ ఆశయాలను, వారి జీవిత చరిత్రను ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకొని జీవితంలో భారత పౌరులుగా ఉన్నత స్థాయికి ఎదగాలని, ముఖ్యంగా ఆర్థికంగా ఎదగాలంటే ఎటువంటి చెడు వ్యసనాలకు గురికాకుండా మంచి మార్గంలో నడవాలని అన్నారు. సంత్ సేవాలాల్ బంజారా వారి కొరకే కాకుండా యావత్ జాతికి కూడా ఆయన మార్గదర్శం అన్నారు.ముఖ్యంగా పేద స్థితి నుండి ఉన్నత స్థాయికి ఎదగాలంటే తర తరాలు మార్చేది చదువు ఒక్కటే అని కలెక్టర్ హితవు పలికారు. జీవితంలో మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగి సమాజంలో ఒక మంచి పేరు తెచ్చుకొని , తల్లిదండ్రులకు ఒక మంచి పేరు తెచ్చే విధముగా విద్యార్థులు చదవాలని, జీవితంలో ముఖ్యంగా పదవ తరగతి అనేది చాలా కీలకమైనదని దానికి అనుగుణంగా జిల్లాలో స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించి పదవ తరగతి చదివే విద్యార్థులు నూరు శాతం ఫలితాలు సాధించేలా జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. అనంతరం ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిరంజీవి నాయక్ అధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీలు వ్యాసరచన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు కలెక్టర్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

అంతకు ముందు ఉత్సవ కమిటీ అధ్యక్షులు చిరంజీవి నాయక్ అధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని సాయిబాబా గుడి నుండి వినాయక చౌరస్తా మీదుగా రావి భద్రరెడ్డి పంక్షన్ హాల్ వరకు లంబాడీ మహిళలు నృత్యం చేస్తు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి రెవెన్యూ డివిజనల్ అధికారి కృష్ణారెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణాధికారి శోభ రాణి,TGOs కోశాధికారి ఉపేందర్ రెడ్డి, ఎమ్మార్వో ఎంపీడీవో బంజారా ఉత్సవ కమిటీ అధ్యక్షులు కెతావత్ చిరంజీవి నాయక్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ మహేందర్ నాయక్, రమేష్, రాజేందర్, రాములు, పాండునాయక్, మంజి నాయక్, నరసింహ, రాజు నాయక్, లక్ష్మిబాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వంలో ఉండి మాదిగలకు ప్రతినిధిగా ప్రభుత్వాని

ఒప్పించి ఏబీసీలను అసెంబ్లీ లో ప్రవేశ పెట్టి తీర్మానం చేయించినందుకు దామోదరకు సన్మానం

ఎస్సీ వర్గీకరణతో ఏ కులానికి అన్యాయం జరగదు.

బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి –మాదిగల చిరకాల వాంఛ ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్లు ఇచ్చిన మాట ప్రకారం రేవంత్ రెడ్డి గారి కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానం చేసి త్వరలోనే చట్టరూపం దాల్చాలని బర్రె జహంగీర్ మాజీ మున్సిపల్ చైర్మన్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం నాయకులతో దామోదర రాజనర్సింహ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మాత్యులను కలిసి బొక్కేతో శాలువాతో సన్మానం చేసి ఎస్సీ వర్గీకరణ అమలు ద్వారా మాదిగ మాది అనుబంధ కులాల్లో విద్య, ఉద్యోగ రంగాల్లో అవకాశాలు పెరుగుతాయని వర్గీకరణ వల్ల ఏ కులాన్ని కూడా అన్యాయం జరగదని వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ గారు తెలిపారు బేగంపేటలోని టూరిజం ప్లాజాలో మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు మాదిగ అనుబంధ సంఘాల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో మంత్రి పాల్గొని మాట్లాడారు సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం దేశంలోని ఎస్సీ వర్గీకరణ అమలుకు శ్రీకారం చుట్టిన తొలి రాష్ట్రం తెలంగాణ అని పేర్కొన్నారు ఎస్సీ రిజర్వేషన్ల కోసం జరిగిన పోరాటంలో అమరులైన వారి కుటుంబ సభ్యులను మంత్రి సన్మానించారు ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వీరేశం గారు, కవ్వంపల్లి సత్యనారాయణ, లక్ష్మి కాంతారావు , మాజీ మంత్రులు మోత్కుపల్లి నరసింహులు ,%శా% చంద్రశేఖర్ , ఆచార్య మల్లేశం , మాదిగ, మాదిగ ఉపకులాల ప్రజా సంఘాలు తదితరులు పాల్గొన్నారు అణగారిన కులాల్లో సామాజిక న్యాయం కోసం ఎస్సీ వర్గీకరణను మూడు గ్రూపులుగా సెన్సెస్ 2011 ఆధారంగా వర్గీకరణ చేయడం జరిగింది. ఈ వర్గీకరణ వల్ల ఎవరికి కూడా ఇలాంటి అన్యాయం జరగలేదు ఏకసభ్య కమిషన్ జస్టిస్ షమీము అక్తర్ గారి రిపోర్ట్ ప్రకారం అమలు చేయడం జరిగింది. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు ఒక గట్టి నిర్ణయం తీసుకొని అసెంబ్లీలో ఆమోదం చేయించారు 2011వ సెన్సెస్ ప్రకారము ఎస్సీ కులాలు దాదాపు 53 లక్షల జనాభాలో దృష్టిలో పెట్టుకొని మాదిగలు, మాదిగ ఉపకులాలు వారికి చెందాల్సిన సరైన న్యాయం ప్రకారం 3 గ్రూపులుగా ఏర్పాటు చేయడం జరిగింది గతంలో 2000 సంవత్సరంలో ఏ బి సి డి ఎస్ సి వర్గీకరణ సరైన మార్గంలో జరగలేదని కోర్టు తీర్పు వల్ల 2004 రద్దు చేయడం జరిగింది.2005 సం. లో డా.వైయస్ రాజశేఖర రెడ్డి గారు ఉష మెహ్రా కమిషన్ వేసి రాజ్యాంగ బద్ధంగా ఎస్సీ వర్గీకరణను చేయాలని పలు సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది ప్రస్తుతము మూడు గ్రూపులలో మొదటిదైన దానిలో 15 ఉపకులాలు 1,75 625 జనాభా గల కమ్యూనిటీకి ఒక శాతం గా మరియు రెండో గ్రూపులో 18 మాదిగ ఉప కులాలను 32 లక్షల 74, 377 జనాభా గల 9% మరియు మూడో గ్రూపులో 26 కులాలు 17 లక్షల 71 వేల 766 జనాభా కు 5% గా వర్గీకరణ చేపట్టడం జరిగింది మొత్తం మొత్తం 59 కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించడం జరిగింది. దేశంలోనే ప్రప్రదంగా చేసినటువంటి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ కులాలు మరియు మాదిగ ఉపకులాలు

అందరూ కూడా ఈ ప్రభుత్వానికి రుణపడి ఉంటామని బర్రె జహంగీర్ గారు తెలిపారు గతంలో జస్ట్ రామచంద్రరాజు 1981 జనాభా ప్రతిపాదికన సామాజిక వెనుకబాటుతను అక్షరాస్యత వృత్తుల ఆధారంగా ఎస్సీ కులాలను నాలుగో వర్గాలుగా విభజించారు కానీ నేడు రేవంత్ రెడ్డి గారి ప్రభుత్వం మూడు గ్రూపులుగా వర్గీకరణ చేసి శాసనసభలో ఆమోదం తెలిపారు 2011 సెన్సస్ ఆధారంగా మొత్తం ఎస్సి కులాలు 52 లక్షల 17 వేల 768 మంది జనాభా ఉంది దీనిని పూర్తిగా వర్గీకరణ మూడు భాగాలుగా వర్గీకరించడానికి ముఖ్యంగా జనాభా ప్రాతిపదికన విద్యా ప్రాతిపదికన వృత్తి ప్రాతిపదికన ఉద్యోగ ప్రాతిపదికన మరియు ఆర్థికపరమైన స్థితిగతులను దృష్టిలో పెట్టుకొని ఎంపరీకల్ స్టడీస్ ద్వారా అందరిని అన్ని కులాలను వెనుకబడిన కులాలను గుర్తిస్తూ సాధ్యాసాధయాలను వర్గీకరించడం జరిగింది ముఖ్యంగా గ్రూపు ఒంట్లో చాలా వెనుకబాటుతనానికి గుర్తు అయినటువంటి 3.28 శాతంగా పాపులేషన్ ఉంది దానికి ఒక శాతం రిజర్వేషన్ను ప్రభుత్వం వారు ఆమోదించారు అలాగే గ్రూపు రెండవ దానిలో 62 పాయింట్ 7.4 8 శాతం గా ఉన్నటువంటి జనాభాను దృష్టిలో పెట్టుకుని 9% రిజర్వేషన్లు కల్పించడం జరిగింది. అలాగే గతంలో ప్రభుత్వంలో భాగస్వామ్యం ఉన్నత స్థితి చేరుకున్నటువంటి గ్రూపును 33.96% గా ఉన్న జనాభాను దృష్టిలో పెట్టుకొని ఐదు శాతం గా ఇస్తూ వర్గీకరణ చేయడం జరిగింది నిన్న జరిగిన టూరిజం ప్లాజాలో జరిగినటువంటి తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ గారు ఎస్సీ వర్గీకరణ పైన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ సమర్పించారు దీనిపైన కొందరు వ్యక్తులు కావలసికొని చేస్తున్నటువంటి నిరాధార ఆరోపణలు ఖండిస్తూ వివరణలో ఇవ్వడం జరిగింది గత 2000 సంవత్సరంలో 1981 జనాభా జనాభా ప్రాతిపదిక సామాజిక వెనుకబడుతనం అక్షరాస్యత వృత్తుల ఆధారంగా సి కులాలు నాలుగు వర్గాలుగా వివరించారు ప్రస్తుతము ఫిబ్రవరి 4వ తేదీ 2025 నాడు తెలంగాణ సాధన సభలో రేవంత్ రెడ్డి గారు మరియు మంత్రివర్గ సహచరులు అందరూ కలిసి ఎస్సీ వర్గాలను వర్గీకరణలను మూడు బాగా మూడు గ్రూపులుగా వర్గీకరించడం జరిగింది ఎస్సీ ఉప కులాలను మూడు గ్రూపులుగా వర్గీకరించినందుల గాను శ్రీ దామోదర్ రాజనర్సింహ గారిని ఎస్సీ కులాల నాయకులు శ్రీ బండ రవి వర్ధన్, తొంట సత్యనారాయణ, శ్రీమతి కోటేశ్వరి, తొంట కృష్ణ, బొడ్డు కృష్ణ, శ్రీ బుగ్గ మైసయ్య గ శ్రీ బండారు అశోక్ వర్ధన్ గారు, అందరూ కలిసి మంత్రి గారికి అభినందనలు తెలపడం జరిగింది.

శివాలయం పునర్నిర్మాణానికి విరాళం అందజేసిన ధర్మ బస్వారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.18) జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం రహీంఖాన్ గూడ (అన్నవరం) గ్రామ%శీ%లో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం శ్రీ శ్రీ శ్రీ పద్మావతి అలిమేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా మరియు శివాలయం పునర్నిర్మాణం మరియు ప్రాణ ప్రతిష్టకు ధర్మ బస్వారెడ్డి (లక్ష్మీదేవి గూడెం గ్రామం మాజీ సర్పంచ్) దాతగా రూ.50,116/– రూపాయలు విరాళం అందించడం జరిగింది.అలాగే శివ నందీశ్వర ప్రాణ ప్రతిష్టకు మరియు శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలకి వారిని అహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీబీనగర్ మండలం సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మంచాల రవికుమార్,మాజీ ఉప సర్పంచ్ రాపాక జంగయ్య యాదవ్,ఉత్సవ కమిటీ సభ్యులు పంజాల రామారావు గౌడ్,మంచాల రాజేశ్వర్,తదితరులు పాల్గొన్నారు.

మాల, మాల ఉపకుల సంఘాల

ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి, క్యాలెండర్ ఆవిష్కరణ

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 18 ఉట్నూర్ లో మంగళవారం రోజున ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఆదిలాబాద్ జిల్లా మాల – మాల ఉప కులాల సంఘాల ఆధ్వర్యంలో ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ ని వారి నివాసంలో కలిసి అసెంబ్లీలో ప్రవేశపెట్టిన బిల్లుపై పునరాలోచించాలని మరియు ఎస్సీ రిజర్వేషన్ 22 శాతానికి పెంచాలని వినతి పత్రం సమర్పించడం జరిగింది మరియు మాల సంక్షేమ సంఘం క్యాలెండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా మాల సంఘం అధ్యక్షులు శ్రీ కొప్పుల రమేష్ మరియు ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి ఉట్నూరు మండల అధ్యక్షుడు సింగారె భరత్ . మాల సంఘం మండల అధ్యక్షులు శ్రీ ఏర్దండి సుశీల్ కుమార్ . మాల సంఘం ఇంద్రవెల్లి మండల అధ్యక్షులు శ్రీ సంతపూరి రాజేశ్వర్ , జిల్లా నాయకులు శ్రీ మేకల మల్లన్న.ములుకల రాజేశ్వర్.తౌటి ఆశన్న. కాటం రమేష్. దాసండ్ల ప్రభాకర్. సుదీర్. పాశం రాఘవేంద్ర. మెట్టు ప్రహ్లాద్. దేవన్న. కోడి ప్రభాకర్. అచ్చ దేవానందం. మరియు మాల సంఘం నాయకులు సభ్యులు పాల్గొనడం జరిగింది

ఈ నెల 24న ఆదిలాబాద్ లో నిర్వహించే

శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కరపత్రాలను

ఖానాపూర్ ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆవిష్కరణ

ఖానాపూర్ నియోజకవర్గం ఫిబ్రవరి 18

ఉట్నూర్: ఈనెల 24న అదిలాబాద్ జిల్లాలోని శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి కరపత్రాలను సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ సభ్యులు మంగళవారం ఉట్నూరు మండల కేంద్రంలోని ఎమ్మెల్యే వేడ్మ బొజ్జు పటేల్ చేతుల మీదుగా ఆవిష్కరించి ఈ జయంతికి రావాలని ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ జిల్లా అధ్యక్షులు రాథోడ్ భీమ్ రావు. పవర్ మోహన్ నాయక్ . లంబాడ జేఏసీ జిల్లా ఉపాధ్యక్షులు నేతవత్ రాందాస్ నాయక్ రామ్ కిషన్ నాయక్ .పవర్ అజయ్. ఫౌండేషన్ చైర్మన్ అజయ్. జాదవ్ రాజేష్ . జాదవ్ అమృత్ లాల్. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జైవంతరావు. అజ్మీరగణేష్.జాదవ్ గణేష్ మహారాజ్. చవాన్ సురేష్. సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పుస్తకం రచించడం అభినందనీయం

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 18

బ్రేకింగ్ ఏ స్వేట్ ది పాత్ టు పీక్ ఫిట్నెస్ పుస్తకాన్ని డాక్టర్ అనిత రచించడం అభినందనియమని ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి ప్రసాద్ అన్నారు. బ్రేకింగ్ ఏ స్వేట్ ది పాత్ టు పీక్ ఫిట్నెస్ పుస్తకాన్ని రచించిన సందర్భంగా మంగళవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ లో పుస్తక రచయితలలో ఒక్కరైన డాక్టర్ అనితను కాలేజ్ లెక్చరర్లు, సిబ్బంది ఆమెను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో అందరికీ పీట్ నెస్ అవసరమేనన్నారు. అనంతరం పుస్తక రచయిత డాక్టర్ అనిత మాట్లాడుతూ పిజికల్ ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ పై ఈనెల 15న హైదారాబాద్ లో వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ లో అంతర్జాతీయ సదస్సు చేపట్టారని, ఈ సదస్సులో బ్రేకింగ్ ఏ స్వేట్ ది పాత్ టు పీక్ ఫిట్నెస్ పుస్తకాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగిందని, సమాజంలో అందరూ పీట్ నెస్ పై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐ క్యు ఏ సి కో ఆర్డినేటర్ డాక్టర్ నర్సింగ్ రావు, డాక్టర్ రాణి, ముజీబ్, డాక్టర్ రవీందర్, కరుణాకర్, శ్రీకాంత్, తిరుపతి ,డాక్టర్ శ్రీనివాస్, కళాశాల సిబ్బంది ఉన్నారు.

ప్రెజెంటేషన్ స్కిల్స్ పైన అవగాహన

ఖానాపూర్ నియోజకవర్గం జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 18 ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మంగళవారం ఆంగ్ల భాష విభాగంలో ఎక్సటెన్షన్ లెక్చర్ జరిగిందని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సాయి ప్రసాద్ తెలిపారు. ట్రైబల్ వెల్ఫేర్ గురుకులం డిగ్రీ కళాశాల నుంచి వైస్ ప్రిన్సిపాల్ ప్రత్యూషవిద్యార్థులకు ప్రెజెంటేషన్ స్కిల్స్ పైన బోధించారు. ఈ కార్యక్రమంలో ఆంగ్ల భాష విభాగం శేక్ ముజీబ్, ఐక్యూఎస్సీ కోఆర్డినేటర్ డాక్టర్ నర్సింగ్ రావు, పిడి డాక్టర్ అనిత ,అధ్యాపకులు పాల్గొన్నారు.

దొంగ హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను వంచిస్తున్న రేవంత్ రెడ్డి

మాజి ఐటి శాఖ మంత్రి కెటిఆర్

జనసముద్రం ప్రతినిధి పి శ్రీనివాస్.420 దొంగ హామీలు ఇచ్చి నంగనాచి మాటలు చెప్పి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యిండు.కొడంగల్ లో రేవంత్ రెడ్డి ఎవరికి న్యాయం చేయలేదు. అక్కడ ఎవరికి రైతుబంధు రాలేదు. రుణమాఫీ కాలేదు. కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఇవ్వలేదు. ఆడబిడ్డలకు 2,500 రూపాయలు కూడా ఇవ్వలేదు. సొంత నియోజకవర్గంలో ఒక్క పని చేయలేదు. పుట్టి పెరిగిన పిల్లనిచ్చిన కల్వకుర్తి ప్రాంతానికి కూడా ఒక్క రూపాయి పని చేయలేదు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక రాజు లాగా రైతు ఎవరి దగ్గర చేయి చాపకుండా బ్రహ్మాండంగా బతికిండు. పదేళ్లు మోటార్లు కాలలేదు.. ట్రాన్స్ఫార్మర్లు పేలలేదు. పదేళ్లు రైతులు ఎవరి దగ్గర అప్పులు అడిగే పరిస్థితి లేకుండే. నాట్లేసే టైం కి టింగు టింగు మని రైతుబంధు పైసలు పడుతుండే.టకీ టకీ మని రైతు భరోసా ఇస్తనని రేవంత్ రెడ్డి గప్పాల్ కొట్టిండు. కానీ రూపాయి కూడా ఇవ్వలేదు. కేసీఆర్ కంటే ఎక్కువగా రైతు భరోసా రూ. 15,000 ఇస్తానని రేవంత్ రెడ్డి చెప్పిండు కానీ 10 శాతం మంది రైతులకు కూడా ఇవ్వలేదు. సోనియా జన్మదినం సందర్భంగా రుణమాఫీ ఒకేసారి రెండు లక్షలు చేస్తానని చెప్పిండు. కానీ ఇప్పటివరకు చారాణా రుణమాఫీ కూడా చేయలేదు. 500 బోనస్ 10% మంది కూడా పడలేదు. ఆడబిడ్డలకు అరచేతిలో స్వర్గం చూపించిండు.పిల్లనిచ్చిన అత్తగారి ప్రాంతంలోనీ ఆడబిడ్డలకు రేవంత్ రెడ్డి ప్రతినెలా 2500 రూపాయలు ఇస్తున్నాడేమో అనుకున్నా. అయితే అత్తగారి ప్రాంతాన్ని కూడా మోసం చేసిండు. ఈ 14 -15 నెలలు 35 సార్లు ఢిల్లీకి చెక్కర్లు కొట్టడంతోనే రేవంత్ రెడ్డికి సరిపోయింది. కానీ ఢిల్లీ నుంచి 35 పైసలు కూడా తేలేదు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు రివర్స్ మైగ్రేషన్ తో వేరే రాష్ట్రాల కూలీలు పాలమూరుకు వచ్చి పనిచేసేవారు. మొన్న తలుపులు ఎత్తుకుపోయిండు. నిన్న స్టార్టర్లు ఎత్తుకుపోయిండు. ఇక రేపు మీ పుస్తెలతాడు కూడా రేవంత్ రెడ్డి ఎత్తుకుపోతడు.రేవంత్ రెడ్డి దొంగ అని ఎలక్షన్ల ముందు చెప్పినం. తెలంగాణ మొత్తం ఇప్పుడు రేవంత్ రెడ్డి మోసాన్ని తెలుసుకుంది. రైతుకు కులం లేదు మతం లేదు. 70 లక్షల మంది రైతులను కేసీఆర్. పదేళ్లు కడుపులో పెట్టుకొని చూసుకున్నారు. 73,000 కోట్ల రూపాయల రైతుబంధు పైసలు రైతుల ఖాతాల్లో వేసిన మొట్టమొదటి ముఖ్యమంత్రి ఈ భారత దేశంలో కేసీఆర్ ఒక్కరే. స్వతంత్ర భారతదేశ చరిత్రలో రైతు చనిపోతే అతని కుటుంబానికి 5 లక్షల భీమా ఇచ్చిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్..మేనమామ లెక్క ఆడబిడ్డ పెండ్లికి కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పేరుతో లక్ష రూపాయలు ఇచ్చిండు. 200 రూపాయల పెన్షన్ ను పదిరెట్లు పెంచి 2000 రూపాయలు చేసిండు కేసీఆర్. రేవంత్ రెడ్డి నిజాయితీగల మోసగాడు. రేవంత్ రెడ్డిది సిగ్గు ,లజ్జ లేని



బతుకు కాబట్టే తెలంగాణ ప్రజలు తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నా కూడా పట్టించుకోకుండా ఉంటున్నడు.42% రిజర్వేషన్ల పేరుతో బీసీలను రేవంత్ రెడ్డి మోసం చేసిండు. రైతు భరోసా 15,000 ఇస్తానని అన్నదాతలను మోసం చేసిండు.12,000 ఇస్తానని రైతు కూలీలను మోసం చేసిండు.నెలకు 2,500 ఇస్తానని ఆడబిడ్డలను మోసం చేసిండు చదువుకునే ఆడపిల్లలకు స్కూటీలు ఇస్తానన్నాడు. లగ్గం చేసుకుంటే తులం బంగారం ఇస్తా అనీ వాళ్లను మోసం చేసిండు. ఇలా తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను రేవంత్ రెడ్డి విజయవంతంగా మోసం చేస్తూనే ఉన్నాడు. కాంగ్రెస్ 420 పాలనలో 430 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. గురుకుల పాఠశాలలను నడపడం చేతకాని సన్నాసి రేవంత్ రెడ్డి. ఇప్పటికి 56 మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం విషాదకరం. కాంగ్రెస్ దరిద్రపు పాలనలో ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదు. ఎన్నికలకు ముందు కెసిఆర్ రైతుబంధు కోసం ఉంచిన పైసల్నే రేవంత్ రెడ్డి వేసిండు అంతేకానీ ముఖ్యమంత్రి అయ్యాక ఒక్క రూపాయి కూడా రైతు భరోసా కింద ఇవ్వలేదు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఒక్కో ఎకరానికి 17,500 రేవంత్ రెడ్డి బాకీ ఉన్నాడు. ఈ కార్యక్రమంలో మాజి మంత్రులు శ్రీనివాస్ గౌడ్. నిరంజన్ రెడ్డి.సబిత ఇంద్రారెడ్డి మాజి ఎమ్మెలె జైపాల్ యాదవ్.గువ్వల బాలరాజ్. అంజయ్య యాదవ్.మిషన్ భగిరథ చైర్మన్ ఉప్పల వెంకటేష్. ఫుడ్ కమీషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి. మాజి జట్పిటిసిలు అనురాధ పత్యనాయక్. ధశరథ్ నాయక్. పాల్గొన్నారు

ఎస్ఎఫ్ఐ టాలెంట్ టెస్ట్ ను పదో తరగతి విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 18 మహబూబాబాద్ జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి

గిరిజన సంక్షేమ శాఖ అధికారి దేశరాం నాయక్ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్ కరపత్రాలు ఆవిష్కరించిన అధికారులు ఈ కార్యక్రమంలో వారితోపాటు జి సి డి వో విజయలక్ష్మి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గంధసిరి జ్యోతి బస్సు పట్ల మధు జిల్లా ఉపాధ్యక్షులు సింహాద్రి జిల్లా సహాయ కార్యదర్శి నిక్షిప్త జిల్లా నాయకులు రాకేష్ సురేష్ చందు వినయ్ తదితరులు పాల్గొన్నారు

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ శాఖా ఉపాధ్యాయులు (సి ఆర్ టి)ల సమస్యల పరిస్కారం కోసం

టిఎస్ టి డబ్లూటి యు ఆధ్వర్యంలో ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి,ఖుష్బు గుప్తాను కలిసిన

ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టిఎస్బి (టి డబ్లూ టి యు) యు కార్యవర్గం

ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి క్యాంప్ ఆఫీస్ లో ఘనంగా క్యాలెండర్ డైరీ ఆవిష్కరణ కార్యక్రమం.

గిరిజన ఉపాధ్యాయులు శ్రేయస్సు కోసం టిఎస్ (టి డబ్ల టి యు) సంఘం కృషి చెయ్యాలి :ఖుష్బు గుప్తా

ఖానాపూర్ నియోజకవర్గం జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 18ఉట్నూర్ లో మంగళ వారం రోజున ఐటీడీ ఏ ప్రాజెక్టు అధికారి కార్యాలయం లో గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా శాఖల తరపున ప్రాజెక్ట్ అధికారి చేతుల మీదుగా డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది, ఇట్టి కార్యక్రమం లో ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి. ఖుష్బు గుప్తాకి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం (టి ఎస్ టి డబ్లూ టి యి) తరుపున ఘనంగా సన్మానించారు,ఈ సందర్భంగా ప్రాజెక్ట్ అధికారి మాట్లాడుతూ,గిరిజన మారుమూల ప్రాంతం లో పని చేస్తున్న ఉద్యోగ ఉపాధ్యాయులు శ్రేయస్సు కోసం టి ఎస్ టి డబ్లూ టి యు సంఘం ఎల్లపుడు ముందు ఉండాలని గిరిజన సంక్షేమ శాఖ ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం నా వంతు మద్దతు ఉంటుందని చెప్పారు,ఆమె మాట్లాడుతూ 1983 లో ప్రారంభించిన ఈ సంఘం గిరిజన సంక్షేమ శాఖా లో పని చేసే ఉద్యోగ ఉపాధ్యాయుల కోసం అహర్నిశలు కృషి చేస్తూ ముందుకెళ్లాలని ఇది గిరిజన సంక్షేమ శాఖా ఉద్యోగులకు మాతృ సంఘం అని పేర్కొన్నారు, ఈసందర్భంగా టీ ఎస్బి టి డబ్లూ టి యు రాష్ట్ర గౌరవ అధ్యక్షులు జి అశోక్ మాట్లాడుతూ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా మారుమూల గిరిజన అటవీ ప్రాంతం లో విధులు నిర్వహిస్తున్న గిరిజన సంక్షేమ శాఖా ఉపాధ్యాయులు సంక్షేమం కోసం టిఎస్ టి డబ్లూ టి యు ఎప్పటికి ముందు వరుస లో ఉంటుందని, ఆశ్రమ మరియు ప్రాథమిక పాఠశాల లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని చెప్పారు,ఈసందర్భంగా టి ఎస్ టి డబ్లూ టి యు ఆదిలాబాద్ జిల్లా గౌరవ అధ్యక్షులు మడావి లక్షమన్ మాట్లాడుతూ గత ఎన్నో సంవత్సరాలు నుండి అపరిస్కృతంగా ఉన్నా ఉపాధ్యాయులు సమస్యలు పైనా ప్రాజెక్ట్ అధికారి స్పందించాలని చిన్న చిన్న కారణాలతో ఉపాధ్యాయులు ను ఇబ్బంది పెట్టకుండా పెద్ద మనసు తో మానవతా దృక్పధం తో ఆలోచించి ఇప్పటి వరకు ఉపాధ్యాయులు పైనా తీసుకున్న చర్యలు ఉపసంవరించాలని కోరారు, తదనంతరం టి ఎస్ టి డబ్లూ టి యు కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అధ్యక్షులు రాథోడ్ రవీందర్ మాట్లాడుతూ ముఖ్యంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా లో ఐదుగురు సి ఆర్ టి లను తిరిగి విధుల్లోకి తీసుకోవాలని అదేవిదంగా రెగ్యులర్ ఉపాధ్యాయుల ఇంక్రిమెంట్ కోత్త ఉత్తర్వులు కూడా వాపసు తీసుకోవాలి గిరిజన సంక్షేమ శాఖా ఆఫీస్ లో జూనియర్ అసిస్టెంట్ మరియు ఔట్ సోర్సింగ్ వర్కర్ గా కంప్యూటర్ ఆపరేటర్ గా విధులు నుండి సస్పెండ్ అయినా వారిని తిరిగి విధుల్లోకి నియామకం చేయాలనీ, అదే విధంగా గిరిజన సంక్షేమ శాఖా ప్రాథమిక విద్యా ను పటిష్టం చేయాలంటే (పి ఎం ఆర్ సి)లను బలోపేతం చేయాలనీ (ఎస్ సి ఆర్ పి) ల ఎఫ్ టి ఏ పెంచాలని ప్రాజెక్టు అధికారి కీ విన్నవించడం జరిగింది,అన్ని సమస్యలు తెలుసుకున్న ప్రాజెక్ట్ అధికారి సానుకూలంగా స్పందించి త్వరలో అన్ని సమస్యలు పరిష్కరిస్తానని ముక్యంగా సి ఆర్ టి ల తొలగింపు విషయం పైన ఆలోచిస్తానని చెప్పారు, ఈసందర్భంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా టి ఎస్ టి డబ్లూ టి యు అధ్యక్ష కార్యదర్శులు సంతోషం వ్యక్తం చేసారు, చాలా సాహుర్దయ వాతావరణం లో చర్చలు జరగడం శుభపరిణామం అని సంఘం భాద్యులు అభిప్రాయం వ్యక్తం చేసారు. కార్యక్రమం లో పీజీ హెడ్ మాస్టర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నైతం కృష్ణరావ్ జిల్లా ప్రధాన కార్యదర్శి మడావి గోపాల్ టి ఎస్ టి డబ్లూ టి యు ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షులు జాదవ్ శివాజీ టి ఎస్ టి డబ్లూ టి యు మంచిర్యాల జిల్లా అధ్యక్షులు మంగ నారాయణ,కార్యదర్సులు జగ్గారావ్ ,పర్చాకి హన్మంత్ రావ్,మహిళా కార్యదర్శి చంపావతి, మున్నిబాయి నాయకులు రాథోడ్ పార్తిరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య కుమార్తె పుట్టినరోజు సందర్భంగా శ్రీ లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు

యాదాద్రి భువనగిరి జిల్లా (ఫిబ్రవరి.17)

జనసముద్రం న్యూస్ యాదగిరిగుట్ట:-ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ప్రథమ పుత్రిక అరుంధతి పుట్టిన రోజు సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రముఖ పుణ్యక్షేత్రం యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారిని కుటుంబ సమేతంగా దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు స్వామి వారి దర్శనం అనంతరం బీర్ల అయిలయ్య కు వారి కుటుంబ సభ్యులకు వేద ఆశీర్వచనం అందజేసి స్వామివారి ప్రసాదం ప్రసాదం అందించారు.అనంతరం వారి స్వగృహంలో కుటుంబ సభ్యుల మధ్య జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.కేక్ కట్ చేసి తన కూతురు అరుంధతి కి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు.

వైభవంగా ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

చిన్న శంకరం పేట మండల పరిధిలోని గజగట్లపల్లి గ్రామంలో మంగళవారం గౌడ సంఘం నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

దేవాలయ నిర్మాణానికి 25వేలు విరాళం అందచేత

చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలోని నాగిరెడ్డిపూర్ లో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ సీతారామ చంద్రస్వామి, శ్రీ నాగ లింగేశ్వర స్వామి దేవాలయ నిర్మాణానికి గానూ రూ.25,000 వేల నగదు, రెండు ఆలయాలకు గానూ గర్భ గుడులకు ప్రధాన ద్వారాలను విరాళంగా ఇచ్చిన చొప్పదండి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు వొడ్నాల యగ్నేష్.. ఈ సందర్భంగా నేడు వారి స్వగృహంలో ఆలయ కమిటీ సభ్యులకు నగదును అందజేయడం జరిగింది

ఎమ్మెల్సీ అభ్యర్థి అంజి రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

బిజెపి జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ

చొప్పదండి(జనసముద్రం న్యూస్):భారతీయ జనతా పార్టీ బలపరిచిన ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ నిజామాబాద్ మెదక్ జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజి రెడ్డి గారికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని బిజెపి కరీంనగర్ జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ పట్టబద్రుల్ని కోరారు.ఈ సందర్భంగా మంగళవారం చొప్పదండి పట్టణంలో అధ్యక్షుడు చిల్ల శ్రావణ్ ఆధ్వర్యంలో పలు వార్డ్ లలో బిజెపి నాయకులు ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గతంలో గెలిచిన టిఆర్ఎస్, కాంగ్రెస్ ఎమ్మెల్సీలు నిరుద్యోగుల పక్షాన కానీ వారి సమస్యల్ని శాసనమండలిలో ఏనాడు ప్రస్తావించలేదని, తెరాసకు అభ్యర్థులు కరువయ్యారని, అధికార పార్టీకి గ్రాడ్యుయేట్ అభ్యర్థి తప్ప టీచర్స్ఎమ్మెల్సీఅభ్యర్థి లేరని, అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని, గ్రూప్1 ఉద్యోగుల కోసం పోరాటం చేసి జైలుకు వెళ్లిన చరిత్ర బిజెపి కార్యకర్తలదే అని, 317జీవోను రద్దు చేయాలని ఉపాధ్యాయుల కోసం పోరాటం చేసి జైలుకు వెళ్లిన చరిత్ర కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ గారిదే అని నిరుద్యోగుల పక్షాన ఎన్నో పోరాటాలు చేసిన బీజేపీని ఈ ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గుండేటి శివశంకర్, జిట్ట కుమార్, తాడూరి రామకృష్ణ, అనుమండ్ల కోటేష్, అర్థవెల్లి శ్రీనివాస్, స్వర్గం కళ్యాణ్, గంగు సంపత్, జాగిరి రాజేందర్, దూస రాజు తదితరులు ఉన్నారు.

జీనియస్ విద్యార్థుల క్షేత్ర పర్యటన

జన సముద్రం న్యూస్ జిల్లా ప్రతినిధి -

జీనియస్ పాఠశాలకు చెందిన ఎల్కేజీ యూకేజీ విద్యార్థులు మంగళవారం క్షేత్రస్థాయి పర్యటన లో భాగంగా హెడ్ పోస్ట్ ఆఫీస్ భువనగిరి, మరియు రైతు బజార్లో సందర్శించారు ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులకు పోస్ట్ ఆఫీస్ యొక్క ప్రాముఖ్యతను రైతు బజార్ లో జరిగే క్రయవిక్రయాలను గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ బి. స్వర్ణలత మాట్లాడుతూ విద్యార్థులకు ఇలాంటి క్షేత్రస్థాయి పర్యటనలు వారికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు ఇట్టి పరిరక్షణలో క్లాస్ టీచర్స్ తులసి, రాణి, మంగ, స్వాతి, రిజ్వాన, సౌజన్య వీటి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ ఫోర్స్ నరేందర్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించండి

- మాజీ పట్టణ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్

చొప్పదండి(జనసముద్రం న్యూస్): సోమవారం రోజున చొప్పదండి మునిసిపాలిటీ పరిధిలోని 12వ వార్డు పరిధిలోని పట్టభద్రులను మండల అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, పట్టణ అధ్యక్షులు నిజానపురం చెందు%ఖ%తో కలిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఊట్కూర్ నరేందర్ రెడ్డి గారికి మద్దతిస్తూ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టబద్రులను కోరడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ నూటికి నూరు శాతం కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గారి గెలుపు ఖాయమని పట్టభద్రులు అందరికీ ఎవరు ఓటు వేయాలో తెలుసని బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీకి ఓటేసి నరేందర్ రెడ్డిపై దుష్ప్రచారాలు చేస్తున్న బిజెపి పార్టీకి బుద్ధి వచ్చేలా తిర్పునిస్తారని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో చొప్పదండి మాజీ ఉప సర్పంచ్ గుర్రం రాజేందర్ రెడ్డి మాజీ కౌన్సిలర్ కొట్టా అశోక్, పేరుమల్ల గంగయ్య గౌడ్, మాజీ ఉపసర్పంచ్ గుర్రం జిల్లా మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి గుంటి స్వరూప, మాజీ ఎంపీపీ పొలాల కృష్ణ హరి, బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం రమేష్ గౌడ్, శంకర్, పావురపు రాములు కొట్టే చంద్రయ్య, యమ తిరుపతి, రాజేందర్, ప్రసాద్ కైలాసపతి, నూనె శేఖర్, గోస్కుల కొమురయ్య పలువురు పాల్గొన్నారు.

అమ్మాయిలను వేధిస్తే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు - షీ టీంలున్నాయి జాగ్రత్త

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండల ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 18

మహబూబాబాద్ ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశానూసరంగా జెడ్ పి ఎస్ హౌసింగ్ స్కూల్ బయ్యారం మండలం ఈ అవగాహన కార్యక్రమం నందు షీ టీం ఆర్ఎస్ఐ సునంద మరియు బయ్యారం పోలీస్ స్టేషన్ ఎస్ఐ కె. తిరుపతి సంయుక్తంగా అవగాహన కల్పించారుఈ కార్యక్రమంలో షీ టీం, భరోసా,మానవ అక్రమ రవాణా, మరియు సైబర్ క్రైమ్స్ గురించి వివరిస్తూ:-విద్యార్థులందరూ న్యూ క్రిమినల్ లా అండ్ సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలని,అపరిచిత వ్యక్తులతో ఫోన్ కాల్స్ గాని వాట్సాప్ కాల్ గాని మాట్లాడవద్దని, అపరిచిత వ్యక్తులు కానీ అపరిచిత గ్రూపుల నుండి వచ్చినటువంటి యు ఎన్ కే ఓ డబల్యు లింకులను ప్రెస్ చేయవద్దని వివరిస్తూ ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు వెంటనే 1930 అనే టోల్ ఫ్రీ నెంబర్ కి కాల్ చేసి సమస్యను పరిష్కరించుకోవాలని,దీనిలో భాగంగా మహిళలు ఆపద సమయంలో డయల్100 సేవలను గాని లేదా షీ టీమ్ నెంబరుకు సంప్రదించాలని వివరించినారు.ఆడవాళ్ళు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పుడుఏదైనా సమస్య వచ్చినపుడు తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి టి యాప్ (ట్రావెల్ షేప్) ను ప్రతి ఒక్క మహిళ ఉపయోగించుకోవాలని,ఏదైనా సమస్య వచ్చినప్పుడు మౌనంగా భరించ కుండా ముందుకు వచ్చి షీ టీమ్ ని సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకొవాలని తెలపడం జరిగినది.ప్రత్యేకంగా చిన్న పిల్లలకు గుడ్ టచ్,బ్యాడ్ టచ్ మీద అవగాహన కల్పించాలని, అవసరమైన ఆత్మ రక్షణ విద్యలను నేర్చుకోవాలి అని ,సోషల్ మీడియాను వాడుతున్న వారు వాటి పరిధి ని తెలుసు కోవాలని, అపరిచిత వ్యక్తులతో మాట్లాడరాదని,ఒక వేళ సోషల్ మీడియా లో హరాస్మెంట్,సైబర్ క్రైమ్ కు గురి అయితే తక్షణమే షీ టీమ్ కానీ,పోలీసులకు కానీ సంప్రదించాలని తెలియపర్చనైనది.షీ టీం ను సంప్రదించడానికి క్యూఆర్ కోడ్ విధానాన్ని ఉపయోగించుకోవాలని,అలాగే సోషల్ మీడియాలో కూడా షీ టీం ను సంప్రదించవచ్చని తెలియచేయడం జరిగినది. ఇంకా మానవ అక్రమ వివాహ రవాణ, ఉమెన్ సేఫ్టీ అండ్ సెక్యూరిటీ, క్యూఆర్ కోడ్ పిటిషన్, మరియు సైబర్ నేరాల అండ్ సైబర్ సెక్యూరిటీ సేవలు,1930, మరియు ఫోక్సో చట్టాల గురించి బాల్య గురించి 180 మంది విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ అవగాహన కార్యక్రమంలో

భాగంగా అమ్మాయిలు వివిధ గ్రామాల నుండి వస్తుంటారు. ఎవరిని గుడ్డిగా నమ్మొద్దని, తమ వ్యక్తిగత విషయాలను, వ్యక్తిగత ఫోటోలని సోషల్ మీడియాలో గాని, ఇతరులకు గాని షేర్ చేయొద్దని.. అట్టి ఫోటోలను అడ్డుపెట్టుకొని బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉంటుంది, కావున తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఒకవేళ ఎవరైనా అలా బ్లాక్మెయిల్ చేసినట్లయితే పరువుపోతుందని భయపడకుండా షీ టీమ్ ని సంప్రదించాలని... షీ టీం కి కంప్లైంట్ చేసినట్లయితే కంప్లైంట్ యొక్క వివరాలు గొప్యం గా ఉంచబడతాయని, బాధితురాలు షీ టీమ్ ఆఫీస్ కి రాలేని పక్షంలో షీ టీం సభ్యులే వారి దగ్గరికి వెళ్తారని కావున ఎలాంటి భయం లేకుండా కంప్లైంట్ చేయాలని, షీ టీమ్ వాట్స్ అప్ నంబర్స్ 8712656935 కి తెలియచేసిన చో తగిన చర్య తీసుకుంటామని చెప్పడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో జిల్లా పరిషత్ బాలుర మరియు బాలికల హై స్కూల్ ఎంఈఓ %డ% హెడ్ మాస్టర్ దేవేందర్ సార్, సీనియర్ అధ్యాపకులు ధనుంజయ సార్, జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్ సీనియర్ ఉపాధ్యాయురాలు లావణ్య మేడం మరియు అధ్యాపక సిబ్బంది,షీ టీం సిబ్బంది అరుణ,పార్వతి సౌభాగ్య, రమేష్, భరోసా నుండి జయశ్రీ, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నుండి సుప్రజ తదితరులు పాల్గొనడం జరిగింది.

తునికాకు టెండర్ల ప్రక్రియను ప్రభుత్వం వెంటనే పూర్తి చేయాలి.

తునికాకు ప్రూనింగ్ పనులు వెంటనే ప్రారంభించాలి.

అల్వాల వీరయ్య, భూక్యా హరి నాయక్ డిమాండ్.

జనసముద్ర%శీ% న్యూస్ ఫిబ్రవరి 18

మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలంలో తునికాకు టెండర్ల ప్రక్రియను తునికాకు ప్రూనింగు పనులు వెంటనే ప్రారంభించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి అల్వాల వీరయ్య, తెలంగాణ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి భూక్యా హరినాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫిబ్రవరి 18న మంగళవారం రోజు వివిధ డిమాండ్ తో కూడిన వినతి పత్రాన్ని డిఎఫ్ఓ సూపర్డెంట్ కు సంఘాల ప్రతినిధి బృందం అందజేశారు అనంతరం వీరయ్య హరి నాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లాలో బయ్యారం, గార్ల ,పెద గూడూరు, కొత్తగూడ, గంగారం ఏజెన్సీ ప్రాంతాలతో పాటు

మహబూబాదు రూరల్, కేసముద్రం, నెల్లికుదురు మండలాలలో గిరిజనులు ఇతర సామాజిక తరువుతలకు చెందిన నిరుపేదలు తునికాకు సేకరణ రెండో పంటగా వేసవిలో ఉపాధి కల్పిస్తుంది అటువంటి తునికాకు సేకరణ ప్రక్రియను ప్రారంభించడంలో రాష్ట్ర ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుంది ఇప్పటికే తునికి ఆకు టెండర్లు పూర్తిచేసి ప్రూనింగు పనులు ప్రారంభించవలసి ఉండగా నేటికీ టెండర్లు పిలవకపోవడం దారుణం అన్నారు రాష్ట్ర అటవీ శాఖ మంత్రికి రాష్ట్ర అధికారులకు ఇప్పటికీ వినతి పత్రాలు సమర్పించినప్పటికీ టెండర్ల ప్రక్రియను ప్రారంభించకపోవడం సరైంది కాదన్నారు ప్రక్రియను ప్రారంభించి గిరిజనులను ఇతర సామాజిక పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు లేని పక్షంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో తునికాకు సేకరణ పేదలను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు భానోత్ వెంకన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు లింగోజు బ్రహ్మచారి తదితరులు పాల్గొన్నారు

వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలి

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

మహాబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి 18మహబూబాబాద్ జిల్లాలో రానున్న వేసవిలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా కార్యచరణ రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి ఇతర ముఖ్య కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులతో సాగునీరు, త్రాగునీరు, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం కలగకుండా విద్యుత్ సరఫరా, రైతు భరోసా, రబీ సీజన్ కు సాగునీటి సరఫరా, యూరియా కొరత, రేషన్ కార్డుల జారీ, రెసిడెన్షియల్ పాఠశాలల సందర్శన అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ వచ్చే వేసవికాలం దృష్ట్యా ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు లేకుండా కార్యచరణ రూపొందించి నిరంతరం నీటిని అందించే విధంగా ప్రణాళిక బద్ధంగా అమలు చేయాలని తెలిపారు. రబీ సీజన్ కొరకు సాగునీటి సమస్య లేకుండా ప్రాజెక్టులు, చెరువులపై సమీక్షించి ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. వ్యవసాయ సాగులో రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ నేపథ్యంలో యూరియా కొరత లేకుండా చూడాలని తెలిపారు. వేసవికాలంలో వ్యవసాయానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ సరఫరాలో ఎలాంటి

అంతరాయం లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు. అర్హత గల ప్రతి రైతుకు రైతు భరోసా అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజాపాలనలో రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులలో అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు జారీ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గురుకుల పాఠశాలలను జిల్లా అధికారులు సందర్శించి పాఠశాలలో నెలకొన్న సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.మొదటి అంతస్తు లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. వీర బ్రహ్మచారి, జిల్లా అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ హాజరయ్యారు,వీడియో కాన్ఫరెన్స్ అనంతరం అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయ రంగానికి, త్రాగునీటికి, నిర్మాణ రంగానికి విద్యుత్ అంతరాయం లేకుండా చర్యలు తీసుకోవాలని , విద్యుత్ వినియోగంపై అధికారులతో సమీక్షిస్తూ అవసరమైన చర్యలు, రైతు భరోసా పథకం క్రింద అర్హులైన అందరికీ పథకం అందించే విధంగా ప్రభుత్వ ఆదేశాల ప్రకారం చర్యలు చేపడుతున్నామని, రేషన్ కార్డుల కొరకు ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిశీలన ప్రక్రియ పూర్తి చేసి శాసనమండలి సభ్యుల ఎన్నికల ప్రవర్తన నియమావళి ముగిసిన వెంటనే అర్హులైన వారందరికీ అందించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్య లేకుండా జిల్లాలోని మారుమూల ప్రాంతాల వరకు నీటిని అందించేందుకు అధికారుల సమన్వయంతో కార్యచరణ ప్రణాళిక ప్రకారం అన్ని చర్యలు చేపట్టాలని, సంబంధిత అధికారులకు సూచించారు,ఈ వీడియో కాన్ఫరెన్స్లో జెడ్పి సీఈవో పురుషోత్తం, ఎలక్ట్రిసిటీ ఎస్సిఈ నరేష్ కుమార్, డిఎస్ఓ ప్రేమ్ కుమార్, డీఈవో విజయనిర్మల, డిపిఓ హరిప్రసాద్, నీటి పారుదల, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తను పరామర్శించిన శ్రీకాంత్ రెడ్డి

రామాపురం జనసముద్రం న్యూస్ పిబ్రవరి 18 రామాపురం మండలం నల్లగుట్టపల్లె కొత్తపల్లె కు చెందిన వైఎస్ఆర్ సిపి కార్యకర్త సూరం ధృవకుమార్ రెడ్డి ఇటీవల ప్రమాదానికి గురై కాలు విరగడంతో శస్త్ర చికిత్స చేయించుకుని ఇంటివద్ద విశ్రాంతి పొందుచున్నారు. మంగళవారం కొత్తపల్లె లో ధృవకుమార్ రెడ్డిని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి కలసి పరామర్శించారు.ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.అలాగే కొత్తపల్లె కు లోమోకాలి మార్పిడి చేయించుకున్న అవటాల రమాదేవి ని శ్రీకాంత్ రెడ్డి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులనడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి సూరం వెంకట సుబ్బారెడ్డి ,మాజీ ఎంపిటీసీ శివ శంకర్, మునిరెడ్డి, రాఘవ రెడ్డి,జనార్దన్ రెడ్డి,సూర్య చంద్రా రెడ్డి,నరసింహా రెడ్డి,నరేంద్రా రెడ్డి,రెడ్డయ్య, కృష్ణయ్య,సిద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లెలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయం లో నాయకులు, కార్యకర్తల తో మమేకమైన శ్రీకాంత్ రెడ్డి

లక్కిరెడ్డి పల్లి జనసముద్రం న్యూస్ పిబ్రవరి 18

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి పార్టీ నాయకులు, కార్యకర్తలమూ సమిష్టి కృషి చేద్దామని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.మంగళవారం లక్కిరెడ్డిపల్లెలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలు, నాయకులతో ఆయన మమేకమయ్యారు.పార్టీ అభివృద్ధిపైన చర్చించారు.ఎంపిపి మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రగడవరం గ్రామంలో ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం టిడిపి కార్యకర్తలు

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 18

ఓట్ ఎలా వేయాలి,అభ్యర్థిని ఎందుకు గెలిపించాలి అనే దానిపై అవగాహన కల్పించి ఓటర్లు వద్ద 100%పేరాబత్తుల రాజశేఖర్ం ఓటు వేస్తామని మాట తీసుకోవడం జరిగింది, ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ కొందరికి అయా కంపెనీల్లో 200 మంది నిరుద్యోగులుకూ ఉద్యోగ కల్పన చేసారని,రాబోయే రోజుల్లో మరెన్నో ఉద్యోగమేళాలు నిర్వహించడం జరుగుతుంది అని, సాధ్యమైన మేరకు అందరికి ఉద్యోగం, ఉపాధి కల్పించడం జరుగుతుంది అని గ్రామ కమిటీ అధ్యక్షులు తాళ్లూరి చంద్రశేఖర్ రెడ్డి ఎక్స్ ఎంపీటీసీ కనుమతరెడ్డి రాజారెడ్డి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మ్మెల్సీ బూత్ కన్వీనర్లు టీడీపీ గ్రామ కమిటీ నాయకులు కూటమి నాయకులు పాల్గొన్నారు!

ఆరోన్ మొదటి పుట్టినరోజు వేడుకలు

ముఖ్య అతిథులు కె.యు.డి.ఏ చైర్మన్ ధర్మపత్ని ముక్కా వరలక్ష్మి , ముక్కా భారతమ్మ, ముక్కా. చంగల్ మనోహర్ రెడ్డి, పామూరు. రామసుబ్బారెడ్డి

ముక్కా వారి పల్లి, జన సముద్రం న్యూస్ ,ఫిబ్రవరి: 18 ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం పెద్ద ఊరంపాడు పంచాయతీ పాపిరెడ్డి పల్లి 02 ప్రభుత్వ పాఠశాల సమీప వీధి నివాస వాస్తవ్యులు మడగలం .కిరణ్ , మడగలం. విజయ లక్ష్మి దంపతుల ముద్దుల కుమారుడు ఆరోన్ మొదటి పుట్టినరోజు వేడుకకు ముఖ్య అతిథిగాచిన్నారి ఆరోన్ ని ఆశీర్వదించిన కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ మరియు రైల్వేకోడూరు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి ముక్కారూపానంద రెడ్డి గారి సతీమణి , ధర్మపత్ని ముక్కా వరలక్ష్మి , మరియు ముక్కా . భారతమ్మ, ముక్కా చంగల్ మనోహర్ రెడ్డి, సీనియర్ నాయకులు పామూరు రామసుబ్బారెడ్డి, (రామిరెడ్డి) బత్తిన వేణుగోపాల్ రెడ్డి, చిత్ర హాసన్ రెడ్డి, తిప్పాయిపల్లి అంజయ్య రెడ్డి, చల్లా. వేణు రెడ్డి,కార్యక్రమం లొ %చీణూ% కుటమి బీ.సీ కాలనీ కార్యకర్తలు అలసాని శ్రీనివాసులు యాదవ్ ,కోటకొండ. రామయ్య, చింత .శివ, మడగలం యూత్ లీడర్ మడగలం. చంద్ర, మడగలం రాజేష్ ప్రత్యేక ఆహ్వానం మేరకు జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ %డ% జె. డి. యు .ఎస్, జాతీయ అధ్యక్షులు %డ% ఏపీ పిటిడి డి ఇ ఏ రాష్ట్ర అధ్యక్షులు%డ% జాతీయ అవార్డు గ్రహీత, శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం చైర్మన్ పాణ్యం. సుబ్రహ్మణ్యం స్వామి వారి బృందం సీనియర్ తెలుగుదేశం పార్టీ దళిత నాయకులు కొట్టం. సాగరయ్య , సుబ్బరామయ్య, శ్రీనివాసులు ఆచారి మాజీ విద్యా కమిటీ చైర్మన్ చంద్రమ్మ, సోంబెత్తిన సుబ్బమ్మ, జీవనజ్యోతి ఆనంద నిలయం వర్కింగ్ మహిళా మేనేజర్ సిద్ధమ్మ, పిడుగు సుబ్బన్న, ఏరేషు లచ్చమ్మ, సుబ్బరాయుడు, గంగయ్య, అఖిల, లారెన్స్, అభిరాం మరో 38 మంది వృద్ధ మహిళలు వృద్ధ పురుషులు జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమం ద్వారా ప్రత్యేకంగా ప్రత్యేక ఆహ్వానం మేరకు పాల్గొన్నారు.

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చింతలపూడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా చింతలపూడి ఫిబ్రవరి 18 ఎండపల్లి కి చెందిన ఆశా వర్కర్ ఆర్ పద్మ చింతలపూడి ఎమ్మెల్యే యస్. రోషన్ కుమార్ చేతుల మీదుగా 5000/- ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. ఎండపల్లి కి చెందిన ఆశా వర్కర్ ఆర్ పద్మ ఇల్లు ప్రమాద వశాత్తు అగ్నికి ఆహుతి అయి బట్టలు, వంట సామాగ్రి తో సహా అంతా నష్టపోయిన ఆమెకు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చింతలపూడి శాఖ ద్వారా ఈ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. చింతలపూడి కి చెందిన రిటైర్డ్ టీచర్ ఎన్. తెరేజమ్మ పద్మ దుస్తులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మానవత జిల్లా కమిటీ జాయింట్ సెక్రటరీ పి. సోమ శేఖరాచార్యులు గౌరవ డైరెక్టర్ ఎ. సత్యనారాయణ , ఛైర్మన్ ఎ. అప్పారావు కన్వీనర్ కె. నాగ చిన్నారావు ట్రెజరర్ జె. విశ్వేశ్వర రావు కమిటీ సభ్యులు టి. అప్పారావు , ఎమ్. సత్తిబాబు టి. నాగ విజయ కుమార్ , ఎ. రాజారావు టి. రామారావు , కె. శేషగిరి రావు వి. ప్రసాద రావు ఎ. శ్రీనివాస రావు , ఎన్. అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పని కూలీలతో సందర్శించిన వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సీపీఐ కదిరిప్ప

కదిరి,జనసముద్రం న్యూస్,ఫిబ్రవరి 18:
కదిరి మండలంలోని ఎగువ పల్లి పంచాయతీ లోని మంగళవారం ఉపాధి హామీ పనులు చేస్తున్నటువంటి కూలీలను పరామర్శించారు.అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కదిరిప్ప కూలీలతోమాట్లాడుతూసకాలంలో బిల్లులు పడుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు.100 రోజులు ఉన్న కూలీల పని దినాలను 200 రోజులు పని దినాలుగా ప్రకటించాలని,కూలీలకుపనిముట్లుఅందించి, ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడంతో కూలీలకు వడ దెబ్బ తగిలే అవకాశం ఉందని అందుకోసం ముందస్తు చర్యలలో భాగంగా త్రాగునీటి సదుపాయం కల్పించి, మెడికల్ కిట్స్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్టు ఆయన తెలియజేశారు.మార్చి 3 వ తేదీ పుట్టపర్తి జిల్లాలో జరిగే నిరుపేదల కోసం పట్టణ ప్రాంతాలలో రెండు సెంట్లు, గ్రామీణ ప్రాంతాలలో మూడు సెంట్లు ఇవ్వాలని వీటిని తక్షణమే అమలు చేయాలని ఉద్దేశం తో ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు,ఈ జిల్లా కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కోరారు.ఈ కార్యక్రమం లో జిల్లా సహాయ కార్యదర్శి రమణ,కొండయ్య,కూలీలు ప్రతాప్ నాయుడు,వెంకటసుబ్బయ్య ప్రసాదు,హరిత, దేవి, నరసమ్మ,నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

శోభాయాత్ర కార్యక్రమానికి హిందూ భక్తులందరూ హాజరవ్వవ్వాల్సిందిగా ప్రార్థన : కంభంపాటి

జనసముద్రంన్యూస్,
ఫిబ్రవరి 18, మాచర్ల.
ఛత్రపతి శివాజీ మహారాజ్ 395వ జయంతి సందర్భంగా 19.2.2024 అనగా బుధవారం సాయంత్రం 4గం.లకి శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానం వద్ద నుండి శోభాయాత్ర కార్యక్రమం కలదు.
కావున హిందూ భక్తులందరూ హాజరవ్వవ్వాల్సిందిగా వాసవి సేవాదళ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కంభంపాటి అనిల్ కుమార్ పేర్కొన్నారు.

పాత్రికేయులపై దాడులను ఖండించాలి

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 18
ఏలూరు జిల్లా ప్రతినిధి ద్వారకాతిరుమల:
పాత్రికేయులపై దాడులనకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ద్వారకా తిరుమల మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు, విలేఖరుల తహసిల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం ఉదయం డిప్యూటీతహసిల్దార్ B. దుర్గామాలక్ష్మికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా సీనియర్ పాత్రికేయుడు నాగరాజు మాట్లాడుతూ పార్వతిపురం మన్యం జిల్లాలో మక్కువ మండల ప్రజాశక్తి రిపోర్టర్ రామారావుపై ఆ మండల టిడిపి అధ్యక్షుడు వేణుగోపాల నాయుడు దాడి చేయడాన్ని, చంపేస్తాం అను బెదిరించడాన్ని ఖండించారు, ఇందుకు కారణమైన వేణుగోపాల నాయుడు పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు, రాష్ట్రంలో ఎలాంటి వేతనాలు ఆశించకుండా సామాజిక సేవ పరమావధిగా పాత్రికేయ వృత్తి కొనసాగిస్తున్న వారిపై దాడులు జరగటం దారుణం అన్నారు, సుప్రీంకోర్టు సూచనలు మేరకు పాత్రికేయులపై దాడులు చేసిన, దుర్భషలాడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి, ఈ సంఘటనలో కూడా ప్రజాశక్తి విలేకరిపై దాడి చేసిన వేణుగోపాల్ నాయుడు పై కఠిన చర్యలు తీసుకొని, భవిష్యత్తులో మరెవ్వరూ పాత్రికేయులు పై దాడులు చేయకుండా గుణపాఠం ఏర్పడేలా చేయాలని కోరారు, ఈ కార్యక్రమంలో ద్వారకాతిరుల మండల ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు పాల్గొన్నారు.

ఒప్పిచర్ల తిరునాళ్ళ విచ్చేసిన జూలకంటి, గొట్టిపాటి

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 18, కారంపూడి.
రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని విద్యుత్ శాఖ మంత్రి, పల్నాడు జిల్లా ఇన్చార్జి గొట్టిపాటి రవికుమార్, మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి పల్నాడు జిల్లా కారంపూడి మండలం లోని ఒప్పిచర్ల శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ళ కి విచ్చేసి స్వామి వారిని దర్శించుకొన్న సందర్భంగా అన్నారు. ఈ సందర్భంగా వారు దేవాలయం లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పలువురు కారంపూడి మండల టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అప్కాస్ ను రద్దు చేసి పారిశుధ్య కార్మికులు ను పర్మినెంట్ చేయాలి

జనసముద్రం న్యూస్,గాజువాక,విశాఖపట్నం,ఫిబ్రవరి19, శానిటేషన్ ఉద్యోగం అంటే చెత్తను ఎత్తాలి, కంపు కొట్టే కాల్వలు, రోడ్డులు క్లీన్ చెయ్యాలి, ఎండ, వాన, రాత్రి, పగలు, తేడా లేకుండా పనిచేయాలి అని 66 వ వార్డు కొత్త గాజువాక మార్కెట్ వద్ద పారిశుద్ధ్యం కార్మికుల జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గొలగాని అప్పారావు జనరల్ సెక్రెటరీ మాట్లాడుతూ, ఈనెల ఆరవ తేదిన నూతన కూటమి ప్రభుత్వం ఆప్కాస్ రద్దు చేస్తున్నట్టు ప్రకటనలు వచ్చాయి, జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఆప్కాస్ రద్దు చేస్తే, మున్సిపల్ కార్మికులందరినీ, పర్మినెంట్ చేయాలి అని డిమాండ్తో రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా, ఈనెల19వ తేదీన (బుధవారం) జివిఎంసి ఆర్టీసీ కాంప్లెక్స్ గాంధీ విగ్రహం ధర్నా చౌక్ దగ్గర ఆప్కాస్ ని రద్దు చేస్తే, మునిసిపల్ కార్మికులని పర్మినెంటు చెయ్యాలని నిరసన కార్యక్రమం జయప్రదం చేయండి కాంట్రాక్ట్ / ఔట్ సోర్సింగ్ కార్మికులందరూ డ్యూటీలు చేసుకొని ఉదయం 10:30 గంటలకు హజరు కావాలి. అని కార్మికులకు పిలుపునిచ్చారు.

ట్రాక్టర్ ఢీకొని ఉపాధి కూలీ మృతి

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్ ఫిబ్రవరి 18
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, కుంతలగూడెం సమీపంలో సంభవించిన ప్రమాదం వద్ద వివరాలు సేకరిస్తున్న ఎస్ఐ. (ఇన్సెట్లో మృతురాలు భాగ్యవతి)ట్రాక్టర్ ఢీకొన్న నేపథ్యంలో ఉపాధి కూలీ ప్రాణాలు కోల్పోయిన ఘటన కుంతలగూడెం సమీపంలో మంగళవారం సంభవించింది.
అల్లె భాగ్యవతి (55) మరికొందరు కూలీలతో కలిసి ఉపాధి పనులకు వెళుతుండగా చిన్నాయగూడెం వైపు వెళుతున్న ట్రాక్టర్ అతి వేగంగా వచ్చి ఢీకొనడంతో భాగ్యవతికి తలకు తీవ్ర గాయం అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయింది. ఈమెతోపాటుగా మరో ముగ్గురు కూలీలైన రాపాక నాగమణి, చాపల ఇమ్మెలియా, బాసు బోయిన పోసమ్మ లకు తీవ్ర గాయాల పాలయ్యారు. క్షతగాత్రులను 108 వాహనంలో మెరుగైన వైద్యం అందించడానికి తరలించినట్లు ఏపీవో నాగేశ్వరరావు తెలిపారు. ఇందులో ఇమెలియా పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో ప్రైవేట్ హాస్పటల్ కు తరలించినట్లు 108 టెక్నీషియన్ బద్రి పేర్కొన్నారు. ట్రాక్టర్ డ్రైవర్ అజాగ్రత్త వలనే ప్రమాదం సంభవించింది అని కూలీలు ఆరోపించారు. ఘటన స్థలానికి ఎస్ఐ వి చంద్రశేఖర్ చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సిల్వర్ లైన్ ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు హాజరైన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

- విజయవాడ వరద బాధితులకు చేయూతనిచ్చి చిన్నారులకు అభిందించి మెమోంటో బహుకరించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

కొత్త చెరువు,జన సముద్రం న్యూస్,ఫిబ్రవరి 18:
విద్యార్థులు బాగా చదువుకొని మంచి ప్రయోజకులు కావాలని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి విద్యార్థులకు సూచించారు. కొత్తచెరువు మండల కేంద్రంలోని సిల్వర్ లైన్ ఇంగ్లీష్ మీడియం ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హాజరయ్యారు.
ఈసందర్భంగాఎమ్మెల్యేపల్లెసింధూరరెడ్డిమాట్లాడుతూ విద్యార్థులుచదువుతోపాటుసాంస్కృతికకార్యక్రమాలు, క్రీడలు అలవర్చుకోవాలని సూచించారు.ప్రతి మనిషికి చదువు ఎంతో ముఖ్యమని తెలిపారు.
చిన్నారుల్లో నెలకొన్న ప్రతిభను ఉపాధ్యాయులు గుర్తించి వెలుగులోకి తీసుకురావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పాఠశాల ఉపాధ్యాయులకు సూచించారు.విజయవాడ వరద బాధితుల సహాయార్థం ఈ పాఠశాల నుంచి విద్యార్థులు అందించినసహాయార్థంఎనలేనిదనిఈ సందర్భంగా చిన్నారులను ఎమ్మెల్యే అభినందించారు. ఇలా చిన్న వయసులోనే చిన్నారులు తమ వంతు సహాయాన్ని అందించడం ఎంతో గొప్ప విషయమని విద్యార్థులను అభినందించి వారికి మెమొంట్లను బహుకరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ షాకీర,అబ్దుల్లా, మండల టిడిపి సీనియర్నాయకులుసాలక్కగారిశ్రీనివాసులు,మండల పట్టణ కన్వీనర్ వలిటి శ్రీనివాసులు, పాఠశాల ఉపాధ్యాయినీలురమణి,దిల్షాన్,శ్రీదేవి,సాయిలీల,చందన,షాజహాన్,డ్యాన్స్ మాస్టర్ కామేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరు జిల్లా, ఏ .ఆవులయ్య వారి ఆదేశాలు ప్రకారం కామరకోట మండలం ఈస్ట్ ఎడవల్లి 200 లీటర్ల బెల్లం ఊట ధ్వంసం

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా
చింతలపూడి ఫిబ్రవరి 18
చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిది లో గల కామవరపుకోట మండలం ఈస్ట్ యడవల్లి గ్రామం లో నాటు సారాయి స్థావరాలు పై దాడులు నిర్వహించగా ఈస్ట్ యడవల్లి గ్రామమునకు చెందిన మరీదు రాజు అను వ్యక్తి సారా తయారు చేయుచుండగా బట్టి వద్ద నుండి (10) లీటర్లు నాటు సారాయిను,(10) కేజీ ల బెల్లంను , ప్లాస్టిక్ డ్రమ్ లో నిల్వ ఉంచిన (200) లీటర్లు పులిసిన బెల్లపు ఊటను ధ్వంసం చేసి , బట్టి సామాన్లు ను స్వాధీన పరచుకొని , సదరు వ్యక్తిని అదుపులో తీసుకొని , అతను బెల్లం కొనుగోలు చేసిన వ్యక్తి గురించి ఇచ్చిన సమాచారము మేరకు ఈస్ట్ యడవల్లి గ్రామం లో మహాలక్ష్మి జనరల్ స్టోర్స్ దుకాణము యజమాని అయిన భాస్కర్ శ్రీ సాయి రంగ ప్రకాష్ షాపును తనిఖీ చేయగా అతని వద్ద (70) కేజీ లు బెల్లం మరియు (50) కేజీలు అమోనియా పట్టుబడగా , అతనిని అదుపు లో తీసుకొని ,నేరపు సొత్తును స్వాధీన పరచుకొని , వారిరువురు పై నాటు సారాయి కేసు నమోదు చేయడమైనది!
అలాగే వీరిద్దరిని కామవరపుకోట మండల మేజిస్ట్రేట్ వారి ఎదుట హాజరు పరచి 129 బంస్ చట్టంప్రకారం బైండ్ ఓవర్ నమోదు చేయడమైనది! ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు,అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

చైన్ స్నాచర్ల ను పట్టుకోవటంలో సత్తా చాటిన చిలకలూరిపేట రూరల్ సిఐ సుబ్బానాయుడు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 18,
పల్నాడు జిల్లా, చిలకలూరిపేట.
రెండు గంటల్లో చైన్ స్నాచర్లను చిలకలూరిపేటరూరల్సర్కిల్ పోలీసులు పట్టుకున్నారు.
తిమ్మాపురంలో 18వ తేదీన మధ్యాహ్నం జరిగింది ఈ చోరీ ఘటన. గ్రామంలోని ఓ దుకాణం నిర్వహిస్తున్న మహిళ మెడలో ఉన్న బంగారు గొలుసును దుండగులు లాక్కెళ్లారు.
వెంటనేరంగంలోకిదిగినసి ఐసుబ్బానాయుడు మరియు ఎడ్లపాడు ఎస్సై బాలకృష్ణలు మరియు వారి బృందం కలిసి గంటల వ్యవధిలో కేసును చేధించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది. ఎఎస్సై రోశి బాబు, హెడ్ కానిస్టేబుల్ యిర్మీయా, కొరివి మధు బాబు, సాంబ, తదితరులు కేసును చేధించిన బృందంలో ఉన్నారు.

అనంతపురం గంగమ్మ జాతర ఏర్పాట్లపై ఉన్నత అధికారుల సమావేశం

లక్కిరెడ్డిపల్లి ఫిబ్రవరి 18
జనసముద్రం న్యూస్
అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలము అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ అనంతపురం గంగమ్మ జాతర ఏర్పాట్లపై ఉన్నత స్థాయి అధికారుల సమావేశం రేపు సాయంత్రం మూడు గంటలకు జరుగునని ఆలయ కార్యనిర్వాహణాధికారి కే శ్రీనివాసులు తెలిపారు
ఆయన మాట్లాడుతూ మార్చి ఒకటి రెండు తేదీల్లో జరగబోవు శ్రీ అనంతపురం గంగమ్మ జాతర అంగరంగ వైభవంగా రాయలసీమ జిల్లాలలో అతి పెద్ద జాతరగా పేరుగాంచిన గంగమ్మ జాతర జరుగుతున్న సందర్భమున భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జయప్రదం చేయుటకు గాను 19 వ తేదీన రాయచోటి ఆర్డీవో అధ్యక్షతన రేపు సాయంకాలము మూడు గంటలకు మన అనంతపురం గంగమ్మ దేవస్థానం నందు జిల్లా ఉన్నత అధికారుల సమక్షంలో సమావేశమును ఏర్పాటు చేయడమైనది ఈ సమావేశమునకు పోలీస్ శాఖ . రవాణా శాఖ, రెవెన్యూ శాఖ అధికారులు. మధ్య నియంత్రణ శాఖ, విద్యుత్, వైద్య శాఖ, ఎంపీడీవో ఏడబ్ల్యూఎస్,ఆర్టీసీ, అగ్నిమాపక శాఖ ఇంకా మండలంలోని అధికారులు అందరూ ఈ సమావేశానికి హాజరు అవుతున్నారు ఆలయ ఈవో తెలియజేశాడు జరగబోవు జాతరను అన్ని శాఖల అధికారుల సహాయంతో, భక్తతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాత జరిపిస్తామని తెలియజేశాడు

ప్రజాశక్తి విలేకరి రామారావుపై దాడి చేసిన వారిని శిక్షించాలి

లింగపాలెం, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 18.
మన్యం జిల్లా పార్వతీపురం నియోజకవర్గం మక్కువ మండలం ప్రజాశక్తి విలేకరి పై జరిగిన దాడిని ఖండిస్తూ మండల ఇంచార్జి తహసీల్దార్ ప్రసాద్ కు మండల జర్నలిస్ట్ ల యూనియన్ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మంగళవారం వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా యూనియన్ సభ్యులు మాట్లాడుతూ నిరంతరం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే విలేకరిలపైన దాడులు జరగటం హేయమైన చర్య అని అన్నారు. ప్రభుత్వం తరుపున మంచి జరిగితే మంచి అని చెప్పే విలేకరిలపై దాడులు, వక్ర భాషాపదాలు ఉపయోగించడం మంచి పద్ధతి కాదని విలేకరులు పేర్కొన్నారు. ఇకనైనా ప్రజాశక్తి విలేకరి రామారావు పైన జరిగిన దాడిని ఖండించి, దోషులను కఠినంగా శిక్షించాలని అన్నారు. కార్యక్రమంలో మండల జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు యస్.ప్రసాద్, ఎస్ డి లతీఫ్, సి ఎచ్. శ్రీనివాసరావు,యల్. వెంకటేష్ జి. కుమార్ మంగళం, ఆర్. మోహన్, కె. శ్రీను, కె. ఏడుకొండలు పాల్గొన్నారు

వర్జినియా బేరన్ దగ్ధం

జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల, రిపోర్టర్ ఫిబ్రవరి 18
ఏలూరు జిల్లా, కొయ్యలగూడెం మండలం, దిప్ప కాయలపాడు లో సంభవించిన అగ్ని ప్రమాదంలో దగ్ధం అయిన బేరన్ దిప్పకాయలపాడు గ్రామంలో మంగళవారం సంభవించిన అగ్నిప్రమాదంలో వర్జినియా పొగాకు బెరన్ దగ్ధం అయ్యింది. గ్రామానికి చెందిన బొట్ట వెంకటరమణకు చెందిన పొగాకు బేరన్ ఉదయం వేళ క్యూరింగ్ దశలో ఉండగా రేషన్ కర్ర విరిగి పొయ్యి గొట్టంపై పడడంతో ప్రమాదం సంభవించింది అని రైతు వాపోయాడు. జంగారెడ్డిగూడెం అగ్నిమాపక కేంద్రం నుండి అధికారి జి అబ్రహం సిబ్బందితో వచ్చి మంటలను అదుపు చేసినప్పటికీ అప్పటికే పొగాకుతో సహా బేరెన్ పూర్తిగా దగ్ధం అయ్యింది. నష్టం మూడు లక్షలు ఉంటుందని అబ్రహం తెలిపారు.

ఎన్డీయే కూటమి ప్రభుత్వంలో కక్ష సాధింపులు ఉండవు : విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 18, కారంపూడి.
ఎన్డీయే కూటమి ప్రభుత్వ హయాంలో కక్ష సాధింపులకు తావు లేదని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మంగళవారం మాచర్ల నియోజకవర్గ పరిధిలోని కారంపూడి మండలంలో జూలకంటి బ్రహ్మారెడ్డి తో కలిసి శాసనమండలి ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన చేపట్టిన కార్యక్రమాల గురించి పట్టభద్రులకు వివరించడం జరిగిందని తెలిపారు పెన్షన్ పెంచడం పాటు ఉద్యోగస్తులకు ఒకటో తారీఖునే జీతాలు వారి ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని తెలిపారు. ఉచిత గ్యాస్ సిలిండర్ అందించడం జరిగిందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రహదారుల మరమ్మతుకు తట్ట మట్టి కూడా వేయలేదని తాము అధికారంలోకి రాగానే 1000 కోట్ల రూపాయలతో గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని నిర్వహించమన్నారు.

మరిన్ని నిధులు కేటాయించనున్నట్లు మంత్రి తెలిపారు. దేశంలో రాజధాని లేని రాష్ట్రంగా తీర్చి దిద్దిన ఘనత గత పాలకులు కే దక్కుతుందన్నారు. వారు చేసిన నిర్లక్ష్యానికి ప్రభుత్వంపై కోట్లాది రూపాయల భారం పడిందని అన్నారు. వైసిపి అనాలోచిత నిర్ణయాల కారణంగా పోలవరం కాపర్ డ్యాం నిర్మాణం వ్యయం అమాంతంగా పెరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో వ్యవస్థల అన్నింటినీ సర్వనాశనం చేశారని విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రధానమంత్రి నరేంద్ర మోడీతో చర్చించి కోట్లాది రూపాయలు నిధులు మంజూరు చేయించి ఉక్కు ఫ్యాక్టరీకి జీవం పోశారని అన్నారు గత పాలకులు పథకాలు రావాలంటే పార్టీ కండువాలు వేసుకోవాలని ప్రజలను బెదిరించారని చివరికి ప్రజలు వారు ఏ కండువా వేసుకోకుండా చేశారని అన్నారు. ఒక్కసారి అబద్ధాలు చెప్పి జగన్ అధికారంలోకి వస్తే రాష్ట్రాన్ని 20 సంవత్సరాలు వెనక్కి తీసుకుపోయాడని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మరోసారి అబద్ధాలు చెబుతూ ప్రజల్లోకి వస్తున్నాడని జాగ్రత్తగాద ఉండాలని అన్నారు. రాష్ట్రంలో ఉపాధి కల్పనకు అలుపెరగని పోరాటం చేస్తున్న శెట్టి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు మద్దతుగా నిలిచేందుకు శాసనమండలి ఎన్నికల్లో పట్టభద్రులు తమ అమూల్యమైన ఓటును మొదటి ప్రాధాన్యతగా మాజీ మంత్రి ఆలపాటి రాజాకు వేసి గెలిపించాలని కోరారు.

ఆడపిల్లల రక్షణకు ప్రభుత్వం పెద్దపీట

- చదువుతోనే మహిళలకు తగిన గౌవరం.
- మహిళలకు ఏ ఇబ్బందులు వచ్చినా మీకు అండగా ఉంటా
- మహిళలకు భద్రత ,భరోసా పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి,జిల్లా ఎస్పి విరత్న

పుట్టపర్తి, జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 18:
ఆడపిల్లల రక్షణకు ప్రభుత్వం పెద్దపీట వేసిందని నియోజవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు.పుట్టపర్తి మండలం పెడపల్లి ప్రభుత్వ హైస్కూల్లో పుట్టపర్తి సబ్ డివిజన్ పోలీసుల ఆధ్వర్యంలోజిల్లా ఎస్పీ రత్నా అధ్యక్షతన మహిళలకు భద్రత ,భరోసా పై మంగళవారం ప్రభుత్వ బాలికలు,మహిళలకు ఏర్పాటుచేసిన అవగాహన సదస్సులో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు.
ఈ అవగాహన సదస్సు కు జిల్లా ఎస్పీ రత్నా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డితో పాటు మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, డిఎం హెచ్ఓ ఫిరోజ్ బేగం,ఐసిడిఎస్ పిడి వరలక్ష్మి ,సర్పంచ్ మంగ్లి బాయి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ ప్రజల భద్రతకు సత్య సాయిజిల్లాపోలీసులుచేపట్టినమంచికార్యక్రమాలుఎంతోఅభినందినీయమనికొనియాడారు.
మహిళల భద్రతకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేశారని గుర్తు చేశారు.ఆడబిడ్డలకు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి పెద్ద కొడుకుగా అండగా ఉంటారని పేర్కొన్నారు. తల్లిదండ్రులకు మగ,అడ పిల్లలు అనే భావన కలగకుండా ఇద్దరు సమానమే అనే విధంగా పెంచాలని కోరారు.ఆడపిల్లలను బాగా చదివించాలని తల్లిదండ్రులకు సూచించారు.పిల్లలకు భవిష్యత్ లో చదివే తగిన ఆస్తి అని అన్నారు.జిల్లా ఎస్పీ వి రత్న మాట్లాడుతూ,మహిళల భద్రత కోసం పోలీస్ అన్ని

చర్యలు తీసుకుంటుందని తెలిపారు. యవ్వనం దశలో ఉన్న విద్యార్థులు గంజాయి, మత్తు కు దూరంగా ఉండాలని సూచించారు.విద్యార్థులు బాగాచదువుకుని ఉన్నత స్థానానికి అధిరోహించాలని కోరారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులుగా తయారు కావాలని పిలుపునిచ్చారు.యువతీ యువకులు సెల్ ఫోన్ ప్రపంచంలో పడి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ,మహిళలకు 33 శాతం రిజర్వేషన్,ఆస్తిలో సమాన హక్కు కల్పించిన మహోన్నతమైన వ్యక్తి నందమూరి తారక రామారావుకి మహిళలంతా రుణపడి ఉండాలని సూచించారు.నేటి సమాజంలో యువతీ యువకులు మంచి మార్గంలో పయనించి తమ జీవితాలకు బంగారు బాటలు వేసుకోవాలని తెలిపారు.నేటి యుగంలో సెల్ వాడకం వల్ల ఎక్కువ యువతీ యువకులు జీవితాలు నాశనం అవుతున్నాయని అన్నారు. వీటి వల్ల మనిషి జీవిత మనుగడకు ప్రమాదం వాటిల్లుతోందని తెలిపారు. సైబర్ నేరాలకు గంజాయి మత్తు మద్యం వంటి వాటికి యువత దూరంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు.ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ నేటి యువతీ యువకులు మంచి మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు.చెడుకు దూరంగా ఉండి మంచి భవిష్యత్తుకు చిన్న నాటి నుంచే అలవాటు చేసుకోవాలని కోరారు. చదువుకొనే విద్యార్థులు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండాలని హితవు పలికారు. పిల్లల కోసం తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టుకుని తమ బిడ్డల భవిష్యత్తు బాగుండాలని లక్ష్యంతో ఎన్నో ప్రయోసాలకు గురై చదివిస్తే వారి కన్న కలలను నిష్ప్రయోజనం కాకుండా నిజం చేయాలని కోరారు. అనంతరం అక్కడ
అలరించిన కలజాతర,విద్యార్థుల కళా ప్రదర్శన నృత్యాలు అందర్నీ ఆకట్టుకున్నాయి.జిల్లా ఎస్పీ ఎమ్మెల్యే మాజీ మంత్రిని గ్రామస్తులు సన్మానించి సత్కరించారు.అవగాహన సదస్సులో నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులకు మెమెంటో లు బహుకరించి సన్మానించారు.అనంతరం మహిళలు విద్యార్థుల తో కలసిజిల్లాఎస్పీ,ఎమ్మెల్యే,మాజీమంత్రి,అధికారులు,వ ఎహిళలు సహపంక్తి భోజనం చేశారు.

బార్ అసోసియేషన్ నాయకులతో ఎమ్మెల్యే జూలకంటి సమావేశం

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 18, మాచర్ల.
ఈనెల 27వ తేదీన జరగనున్న కృష్ణా,గుంటూరు జిల్లాల పట్టభద్రుల శాసనమండలి ఎన్నికలకు సంబంధించి ప్రచారాన్ని మాచర్ల ఎమ్మెల్యే జూలకంటిబ్రహ్మానందరెడ్డిమంగళవారంనిర్వహించారు. మాచర్ల మెజిస్ట్రేట్ కోర్టు బార్ అసోసియేషన్ నాయకులతో ఆయన సమావేశం అయ్యారు.
ఈ సందర్భంగా ఆయన వారితో మాట్లాడుతూ అనేక ఆర్థిక ఇబ్బందులతో ఉన్న రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్ డి ఏ ఆధ్వర్యంలో అహర్నిశలు పాటుపడుతున్నారు అని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యలను నిర్మూలించేందుకు పారిశ్రామికవేత్తలతో అవిశ్రాంతంగా చర్చలు జరుపుతున్నారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో

అనేక పరిశ్రమలు రాష్ట్రం నుండి తరలిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి నిధులు సేకరించడం జరుగుతుందని పలు అభివృద్ధి పథకాలకు కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందని అన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి పథకాలు కొనసాగుతూ ఉండాలంటే విద్యావేత్తలు, మేధావులు ఎన్డీఏ కూటమికి మద్దతు పలకాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో పలువురు బార్ అసోసియేషన్ సభ్యులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉచిత టైలరింగ్ కుట్టు మిషన్ల కు
ఉచిత శిక్షణ కు నమోదు చేసుకోండి చైర్మన్: అరుణా రెడ్డి

ముక్కా వారి పల్లి
జన సముద్రం న్యూస్ ఫిబ్రవరి: 18
ఆంధ్రప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారిపల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కా వారి పల్లె బస్సు స్టాప్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపం, ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం, ప్రభుత్వ సచివాలయం ప్రభుత్వ రైతు భరోసా కేంద్రం, ప్రభుత్వ పశు వైద్యశాల ప్రభుత్వ బి.ఎస్.ఎన్.ఎల్ కేంద్రం సమీపంలోని ప్రభుత్వ కెనరా బ్యాంక్ ప్రక్కన ఉన్న జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం (ఆఫీస్)నందు 01-03-2025 నుండి ఉచిత మహిళా టైలరింగ్ శిక్షణ కొరకు , ఉచిత కుట్టు మిషన్ల కొరకు అర్హులైన వారు నమోదు చేసుకొను గొప్ప అవకాశం కలదని అలాగే ఉచిత టైలరింగ్ కుట్టు మిషన్ల కొరకు నమోదు

చేసుకొను గొప్ప అవకాశం కలదని జీవనజ్యోతి ఆనంద నిలయం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి సమాచారం మేరకు జీవనజ్యోతి ఆనంద నిలయం గౌరవాధ్యక్షులు మరియు మహిళా శక్తి సేవా ఫౌండేషన్ రాష్ట్ర చైర్మన్%డ% రెడ్డి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరుణా రెడ్డి, వర్కింగ్ మేనేజర్ రఘురామయ్య మహిళా వర్కింగ్ మేనేజర్ సిద్ధమ్మ ఒక ప్రకటనలో తెలిపారు.
ముఖ్య గమనిక
మేనేజర్లుగా పని చేయుటకు ఇద్దరు మహిళలకు ఇద్దరు పురుషులకు ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి ఎలాంటి రూపాయలు చెల్లించవలసిన అవసరం లేదు పూర్తి ఉచితంసంప్రదించవలసిన మొబైల్ నెంబర్9030068619,9703105755,7382868619,7386101853,8501005384

ముస్లిం హిమామ్ మౌజనులు లకు వేతనాలు విడుదల చేసినందుకు
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు అభినందనలు తెలిపిన ముస్లిం సోదరులు

జనసముద్రంన్యూస్, ఫిబ్రవరి 18, పల్నాడు జిల్లా, కారంపూడి.
ఆరు నెలలకు గాను ఒకేసారి వేతనాలను విడుదల చేసిన ప్రియతమ నాయకులు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు ముస్లిం మైనార్టీ వెల్ఫేర్ కమిషనర్ లకు సూచన ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసింది . రాష్ట్ర వర్క్స్ బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్ కు అభినందనలు తెలుపుతూ అంజుమాన్ కమిటీ ప్రెసిడెంట్ షేక్ బుడే సాహెబ్ , వైస్ ప్రెసిడెంట్ షేక్ మోదిన్స మరియు అంజుమాన్ కమిటీ సభ్యులు, పెద్దలు అభినందనలు తెలిపారు.
అంజుమన్ కమిటీ అధ్యక్షుడు బుడే సాహెబ్ మాట్లాడుతూ ముస్లిములను గౌరవించి ఆరు నెలల వేతనాలను ఒకేసారి విడుదల చేసిన నారా చంద్రబాబు నాయుడుకు ఎప్పుడు మా ముస్లిం సోదరులు పార్టీకి రుణపడి ఉంటామని ఈ సందర్భంగా కారపుడి అంజుమాన్ కమిటీ అధ్యక్షుడు బుడే సాహెబ్ అన్నారు .ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటీ సభ్యులు అంజుమాన్ కమిటీ వైస్ ప్రెసిడెంట్ మోదిన్సా, ముస్లిం పెద్దలు, తండా మస్తాన్ జానీ, షేక్ నన్నేసా, సయ్యద్ బాజీ,, షేక్ బుజ్జి, షేక్ అగుంమ్ సాహెబ్, షేక్ కరిముల్లా (యంత్రాలు), షేక్ జానీ భాష (చికెన్ షాప్) మొదలగు మత పెద్దలు, తెలుగుదేశం పార్టీ నాయకులు, యువకులు సమావేశంలో పాల్గొన్నారు.

ఆలపాటి రాజా ని గెలిపించండి

జనసముద్రం న్యూస్, ఫిబ్రవరి 18, మాచర్ల.
ఫిబ్రవరి 27న జరగబోతున్న ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎలక్షన్సకి సంబంధించి మన శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచనలు మేరకు మద్దిగపు చిన్న వెంకట్రామిరెడ్డి (మాచర్ల టౌన్ సీనియర్ నాయకులు), మాజీ కౌన్సిలర్ మంజుల వెంకటేశ్వరరావు , ఆకుల నరసింహారావు మరియు కూటమి సభ్యులు నాయకులు పాల్గొన్నారు మాచర్ల నియోజకవర్గంలో ఉన్నటువంటి డిగ్రీ కాలేజీ లో
1.శ్రీ హర్ష కాలేజ్
2.పల్నాడు జూనియర్ కాలేజీ
3.చక్రధర్ డిగ్రీ కాలేజీ
4.చిన్న కాన్మెంటు
5.చెన్నకేశవ నర్సింగ్ కాలేజీ

ప్రోఫెసర్స్,స్టాఫ్ ను కలిసి గ్రాడ్యుయేటెడ్ ఓటు ని వినియోగించుకోమని ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజా ని మొదటి ఓటేసిభారీ మెజార్టీతో గెలిపించాలని కోరడమైనది.

రైతులు పశువుల పాకలు నిర్మించుకోవాలి

జనసముద్రం న్యూస్, భీమారం ఫిబ్రవరి 18:
రైతులు పశువుల పాకలు నిర్మించుకోవాలని భీమారం మండల అభివృద్ధి అధికారి మధుసూదన్ అన్నారు, మంగళవారం రోజున పోలంపల్లి గ్రామంలో ఉపాధి హామీ పథకంలో రైతు నక్క రమేష్ నిర్మించుకున్న పశువుల పాకను పరిశీలించారు ,మండల అభివృద్ధి అధికారి మధుసూదన్ మాట్లాడుతూ
పశు సంపద కలిగిన రైతులు పశువుల పాకలను నిర్మించుకోవడం ద్వారా వర్షాకాలంలో ఎండాకాలంలో చలికాలంలో వచ్చే వ్యాధుల వల్ల పశువులు ఇబ్బందులకు గురికాకుండా, పశువులపాక నిర్మించుకున్నట్లయితే పశువులు సురక్షితంగా ఉంటాయన్నారు, పశువుల పాకలు నిర్మించుకునే రైతులకు ఉపాధి హామీ నిధుల నుండి నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు, వారి వెంట ఉపాధి హామీ ఏపీవో జీనత్, ఈసీ శ్రీనివాస్ రెడ్డి, పోలంపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి రౌతు సృజన, పోలంపల్లి ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ నక్క రాజన్న ఉన్నారు

ఐ ఎన్ టి యు సి జాతీయ అధ్యక్షుడు కార్మిక నాయకుడు డాక్టర్ జి సంజీవరెడ్డి
గారి పుట్టినరోజువేడుక లనుకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు
చిట్యాల అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్

జనసముద్రం న్యూస్ ఫిబ్రవరి 19
హుజూర్నగర్ నియోజకవర్గ ఆర్సి అలవాల రవికుమార్
హుజూర్నగర్ చింతల మిల్లు ఆవరణలో ఐఎన్టియుసి జాతీయ అధ్యక్షులు కార్మిక నాయకుడు డాక్టర్ జి సంజీవరెడ్డి పుట్టినరోజు వేడుకలను ఇటుక బట్టి కార్మికుల సమక్షంలో హుజూర్నగర్ నియోజకవర్గ ఐ ఎన్ టి యు సి బెల్లంకొండ గురవయ్య గారి ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమర్నాథ్ రెడ్డి కేక్ కట్ చేసి కార్మిక పక్షపాతి అయినా డాక్టర్ జి సంజీవరెడ్డి గారి కి శుభాకాంక్షలు తెలిపినారు స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ శ్రీమతి సోనియా గాంధీ రాహుల్ గాంధీ మూడు తరాల నాయకత్వంలో కార్మికుల జీవన విధానం నేటికీ 97 ఏళ్ల వయసులో

కూడా కార్మికుల సంక్షేమ కోసం నిరంతరం పాటుపడుతున్న నాయకుడు సంజీవరెడ్డి నిండు నూరేళ్లు బతకాలని చల్లగా ఉండాలని ఆశాభావం వ్యక్తం చేసినారు హుజూర్నగర్ నియోజకవర్గంలో అభివృద్ధి ప్రదాత ఉత్తంకుమార్ రెడ్డి గారి నాయకత్వంలో ఐఎన్టిసి జాతీయ కార్యదర్శిగా ఎరగని నాగన్న గౌడ్ నాయకత్వమున ఐ ఎన్ టి యు సి బలోపేతంగా కృషి చేస్తామని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి గుంతిక కరుణాకర్ రెడ్డి హుజూర్నగర్ మండల అధ్యక్షులు మేళ్లచెరువు మొక్కంటి గోడం యూనియన్ అధ్యక్షులు కందుల వెంకన్న అధ్యక్షులు బద్దం నాగేందర్ రైస్ మిల్లర్ డ్రైవర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మేకపోతుల వీరబాబు కల్లుగీత కార్మిక సంఘం అధ్యక్షులు పాలకూరి లాల్ గౌడ్ స్ట్రీట్ వండర్స్ అధ్యక్షుడు జాన్ సైదా ప్రధాన కార్యదర్శి లలిత గడ్డం నాగరాజు బిక్స్ యూనియన్ అధ్యక్షురాలు నాగమణి బూడిద ముఠా యూనియన్ అధ్యక్షురాలు యకమ్మ తదితరులు కార్మికులు పాల్గొన్నారు

వేలాల జాతర సమన్వయ సమావేశం

జనసముద్రం న్యూస్ జైపూర్ ఫిబ్రవరి 18:
మహాశివరాత్రిని పురస్కరించుకొని వేలాలలో నిర్వహించి జాతరను అన్ని శాఖల సమన్వయంతో విజయవంతం చేయాలని మంచిర్యాల ఆర్డీవో (జైపూర్ మండల ప్రత్యేక అధికారి గూడూరి శ్రీనివాసరావు అన్నారు, మంగళవారం రోజున జైపూర్ మండల కేంద్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ గెస్ట్ హౌస్ లో అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు జాతరలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు అప్రమత్తతో వ్యవహరించాలని, సుమారుగా జాతరకు మూడు నుండి నాలుగు లక్షల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందన్నారు, పారిశుద్ధ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు నిర్వహించాలని, అన్నారు, సమీక్ష సమావేశంలో జైపూర్ ఎసిపి వెంకటేశ్వర్లు, శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, జైపూర్ ఎస్సై శ్రీధర్, జైపూర్ ఎంపీడీవో గుర్రం

సత్యనారాయణ గౌడ్, మండల పంచాయతీ అధికారి శ్రీపతి బాపూరావు, సింగరేణి పవర్ ప్లాంట్ అధికారి అజ్మీర తుకారం, వేలాల గ్రామ ప్రత్యేక అధికారి విద్యాసాగర్, వేలాల గ్రామపంచాయతీ కార్యదర్శి రాకేష్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పాల్గొన్నారు